TGTEL/25/A0880

# నమస్తే భారత్

తెలుగు దినపత్రిక

NAMASTHE BHARAT TELUGU DAILY

న్యాయమిత్ర న్యూస్ దినపత్రిక
నమస్తే భారత్ తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY
మన సమాజంలో జరుగుతున్న న్యాయపరమైన, చట్టపరమైన మరియు సామాజిక సమస్యలపై సందేహాలు మరియు పరిష్కారం కొరకు ఒక నిబద్ధతతో కూడిన సంబంధిత సమస్యలకు అనుభవజ్ఞులైన న్యాయనిపుణుల సహకారంతో పరిష్కార వేదికగా నమస్తే భారత్ మరియు న్యాయమిత్ర వేదికగా నిలుస్తుంది. అలాగే ప్రభుత్వ విభాగంలో నెలకొనియున్న అన్ని సమస్యలకు పరిష్కార మార్గం చూపుతుంది. మీకు మరియు మీ చుట్టు పక్కల వారి హక్కుల ఉల్లంఘనలకు, మీకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదులకు మరియు వాటికి సంబంధించిన సమాచారం, సాక్ష్యాలతో మాకు తెలియపరచగలరు
- ఎడిటర్ డెస్క్ - 8490617666

మల్కాజిగిరి | సంపుటి : 01 | సంచిక : 62 | గురువారం, మార్చి 26, 2026 , | పేజీలు - 08 | వెల : 4/-

# పెట్రోల్ కొరత లేదు..

## బంకుల్లో ఫుల్ స్టాక్ తేల్చిచెప్పిన ప్రభుత్వం

హైదరాబాద్ :రెండు రోజులుగా హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద నెలకొన్న రద్దీపై తెలంగాణ పౌరసరఫరాల శాఖ క్లారిటీ ఇచ్చింది. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. కొన్ని బంకుల్లో కనిపిస్తున్న 'నో స్టాక్' బోర్డులు కేవలం తాత్కాలికమేనని, ముందస్తుగా ఇంధనాన్ని నింపుకోవాలనే ఉద్దేశంతో వాహనదారులు భారీగా తరలి రావడమే దీనికి ప్రధాన కారణమని అధికారులు వెల్లడిం చారు.రిఫైనరీల నుంచి ఇంధన సరఫరా నిరంత రాయంగా సాగుతోందని, ప్రజల అవసరాలకు సరిపడా నిల్వలు అందు బాటులో ఉన్నాయని పౌరసరఫరాల శాఖ పేర్కొంది. సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మి బంకుల వద్ద క్యూ కట్టవద్దని కోరింది. ఇంధన కంపెనీలు డీలర్ల కోసం తెచ్చిన కొత్త చెల్లింపు విధానం




వల్ల కొన్ని చోట్ల స్వల్ప జాప్యం జరిగి ఉండొచ్చని, అది సరఫరా కొరత కాదని అధికారులు వివరించారు.తెలంగాణ పెట్రోలియం డీలర్ల అసోసియేషన్ కూడా ఈ విషయమై స్పందిస్తూ.. హెచ్‌పీసీఎల్, ఐవోసీఎల్, బీపీసీఎల్ కంపెనీల వద్ద తగినంత స్టాక్ ఉందని భరోసా ఇచ్చింది. వదంతుల కారణంగా వాహనదారులు ఒక్కసారిగా బం కులకు రావడం వల్ల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తు తున్నాయని, సాధారణంగా కొనుగోలు చేస్తే ఎక్కడా ఇబ్బంది ఉండదని తెలిపింది.రాష్ట్రంలో నెలకొన్న ఈ తాత్కాలిక ఇబ్బ ందులను తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. ఇంధనం, గ్యాస్ సిలిండర్లు, యూరియా నిల్వలపై ఈ రోజు మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలని సీఎం ఆదేశించనున్నారు.

"అప్పుడు వేరు.. ఇప్పుడు వేరు"

# భారత్ స్థానం మారింది

## ప్రధాని మోడీ



న్యూఢిల్లీ:ప్రపంచ దేశాల దృష్టిలో భారత్ స్థానం గత కొన్నేళ్లుగా గణనీయంగా మారిందని ప్రధాని మోడీ కొనియాడారు. ఈ మేరకు దేశ రాజధాని చీవష ఐవశ్రీష్ట్రఅలో నిర్వహించిన ఔష్ఖ్ఞ్ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నేడు భారత్ టెక్నాలజీ వినియోగ దారుడి స్థాయి నుంచి ఉత్పత్తిదారుగా ఎదిగిందని స్పష్టం చేశారు. అంతే కాకుండా దేశ ఆర్థిక ప్రగతి, అంతర్జాతీయ సంబంధాలు, సాంకేతిక రంగాల్లో భారత స్థానం గురించి విశదీకరించారు.కాగా గత కొన్ని సంవత్సరాల్లో ప్రపంచ దేశాల దృష్టిలో భారత్ స్థానం గణనీయంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. ఒకప్పుడు టెక్నాలజీ వినియోగదారుడిగా ఉన్న భారత్, ఇప్పుడు ఉత్పత్తిదారుగా, ఇన్నోవేషన్ కేంద్రంగా ఎదుగుతోందన్నారు. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ, ఆరోగ్యం, సంస్కృతి వంటి అన్ని రంగాల్లో భారత్ ప్రభావం విస్తరిస్తోందని ఆయన స్పష్టం చేశారు. భారత్ టెక్నాలజీ స్వీకరణలో అగ్రగామిగా నిలుస్తోందని ప్రధాని పేర్కొన్నారు. డిజిటల్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు చేరడం, ఆన్‌లైన్ లావాదేవీలు పెరగడం, స్టార్టప్‌ల వృద్ధి జరుగుతున్నాయని వివరించారు. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు.అంతే కాకుండా "వసుధైవ కుటుంబకం" అనే భారతీయ భావజాలంతో ప్రపంచానికి మార్గదర్శకంగా నిలుస్తోందని ప్రధాని వ్యాఖ్యానించారు.

# 'దీదీ' రాజీనామా..

## ఎన్నికల వేళ మమత సంచలన నిర్ణయం!



పశ్చిమ బెంగాల్ :పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోరు క్లైమాక్స్‌కు చేరుతున్న వేళ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ అనూహ్య నిర్ణయం తీసుకు న్నారు. మంగళవారం ఆమె ఏకంగా 23 అధికా రిక హోదాలకు రాజీనామా చేశారు. రాష్ట్ర హెల్త్ మిషన్ ఛైర్‌పర్సన్‌గా, వైల్డ్‌లైఫ్ బోర్డు హెడ్‌గా, నేతాజీ 125వ జయంతి కమిటీ అధ్యక్షు రాలిగా.. ఇలా కీలకమైన బాధ్యతల నుంచి ఆమె తప్పుకున్నారు. రాష్ట్ర హోంశాఖ ఈ మేరకు అన్ని విభాగాలకు లేఖలు పంపింది. మమత రాజీనామా తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది.ఎన్నికల సమయంలో 'ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్' (లాభదాయక పదవుల) నిబంధనల కారణంగా భవిష్యత్తులో ఎటువంటి చట్టపరమైన ఇబ్బందులు రాకూడదనే ముందుజాగ్రత్తతోనే దీదీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రత్యర్థులు చిన్న అవకాశం ఇచ్చినా వదలని పరిస్థితుల్లో, తన అభ్యర్థిత్వానికి ఎటువంటి ఆటంకం కలగకూడదని ఆమె భావిస్తున్నారు.ఈ ఎన్నికల్లో మమతా బెనర్జీ తన సొంత గడ్డ అయిన దక్షిణ కోల్‌కతాలోని భవానీపూర్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతున్నారు. అయితే, ఈసారి ఇక్కడ పోరు సామాన్యంగా లేదు.

# మోడీని 'కీలక భాగస్వామి'గా గుర్తించిన ట్రంప్..

# రంగంలోకి భారత్



అమెరికా :పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్న వేళ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఊపిరిపోసే 'హార్ముజ్ జలసంధి' రక్షణపై భారత్, అమెరికా దేశాలు అత్యంత కీలకమైన అడుగు వేశాయి. ఇరాన్ హెచ్చరికల నేపథ్యంలో సముద్ర మార్గాల్లో ఇంధన సరఫరాకు ఆటంకం కలగకుండా ప్రధాని నరేంద్ర మోడీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యూహాత్మక చర్చలు జరిపారు. ఈ సంక్షోభ పరిష్కారంలో ప్రధాని మోడీని ఒక 'కీలక భాగస్వామి'గా అమెరికా అభివర్ణించడం ఇప్పుడు అంతర్జాతీయ దౌత్య వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఇరాన్‌తో వాషింగ్టన్ జరుపుతున్న ప్రతి చర్చాంశాన్ని ప్రధాని మోడీకి ఎప్పటికప్పుడు తెలియజేయాలని అధ్యక్షుడు ట్రంప్ స్వయంగా కోరారు. "అధ్యక్షుడు ట్రంప్ ఎల్లప్పుడూ మోడీతో మాట్లాడేందుకు ఉత్సాహం చూపుతారు. హార్ముజ్ జలసంధిని నిరంతరం తెరిచి ఉంచడమే మా ప్రధాన లక్ష్యం. ఇరాన్ నౌకలను కూల్చివేస్తామని బెదిరిస్తున్న తరుణంలో, ఇద్దరు నేతల మధ్య జరిగిన ఈ ఫోన్ కాల్ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది" అని గోర్ స్పష్టం చేశారు.ప్రపంచ శాంతికి భారత్ మద్దతుఈ చర్చలపై ప్రధాని మోడీ సామాజిక మాధ్యమం 'శ' వేదికగా స్పందిస్తూ.. పశ్చిమ ఆసియా పరిస్థితులపై ట్రంప్‌తో ఉపయోగకరమైన అభిప్రాయ మార్పిడి జరిగిందని ధృవీకరించారు. ప్రాంతీయ ఉద్రిక్తతలను తగ్గించి, వీలైనంత త్వరగా శాంతిని పునరుద్ధరించడానికి భారత్ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన ప్రకటించారు.

# ఆసుపత్రిలో సోనియా గాంధీ అడ్మిట్

**: హుటాహుటిన రాహుల్, ప్రియాంక: అబ్జర్వేషన్ లో**

న్యూఢిల్లీ:కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధినాయకురాలు సోనియా గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. మంగళవారం రాత్రి దేశ రాజధానిలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో వైద్యపరీక్షల కోసం చేరారు. డాక్టర్లు ఆమెను అబ్జర్వేషన్ లో ఉంచారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆమె అనారోగ్యానికి గల ఖచ్చితమైన కారణాలు వెల్లడి కాలేదు .సోనియా గాంధీ ఆసుపత్రిలో అడ్మిట్ అయినప్పుడు ఆమె వెంట లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీ ఆమె వెంట ఉన్నారు. అబ్జర్వేషన్ కోసం ఆసుపత్రిలో చేర్చినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సమా చారం. రెండు రోజులుగా కొంత



అనారోగ్యంతో బాధపడుతున్నారని, రాత్రి ఆరోగ్యపరంగా తీవ్ర అసౌకర్యానికి గురి కావడం, అదే సమయంలో దగ్గు ఎక్కువగా రావడం వల్ల ఆసుపత్రిలో చేరినట్లు తెలుస్తోంది. సోనియాగాంధీ గంగారామ్ ఆసుపత్రిలో ఛెస్ట్ స్పెషలిస్ట్ సారథ్యంలోని డాక్టర్ల టీమ్ పర్యవేక్షణలో ఉన్నారు. డాక్టర్లు ఆమె ఆరోగ్యాన్ని నిశితంగా పర్యవేక్షిస్తోన్నారు. సాధారణ చెకప్ నిర్వహిస్తున్నారు. సోనియా గాంధీ మెడికల్ హిస్టరీ ప్రకారం.. ఆమె క్రానిక్ కాఫ్ (తీవ్ర దగ్గు)తో బాధపడుతున్నారు.ఈ సమస్యతో ఈ ఏడాది జనవరిలో కూడా ఆమె గంగారామ్ ఆసుపత్రిలో అడ్మిట్ అయిన విషయం తెలిసిందే. ఢిల్లీలో అధిక వాయు కాలుష్యం ఉన్నప్పుడు ఆమె క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకుంటారు. ఆమె దీర్ఘకాలిక దగ్గు సమస్యతో బాధపడుతుండటం, ఢిల్లీ కాలుష్య స్థాయి పెరిగిన నేపథ్యంలో రొటీన్ హెల్త్ చెకప్ చేయించుకుంటోన్నారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆమె ఎంతకాలం ఆసుపత్రిలో ఉంటారు, ఎప్పుడు డిశ్చార్జ్ అవుతారనే విషయంపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఫిక్స్..

## రామయ్య ఆశీస్సులతో..



హైదరాబాద్ :తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకోబోతుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ప్రకటనకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఈ నెల 27న శ్రీరామనవమి సందర్భంగా నిజామాబాద్ లో ఉదయం 8 గంటలకు పార్టీని అధికారికంగా ప్రకటించనున్నారు. అలాగే పార్టీ సింబల్, విధివిధానాలను వెల్లడించే అవకాశం ఉన్నట్లు సమాచారం అందుతోంది. అలాగే తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా కవిత ప్రకటించే అవకాశముంది.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుకు ముహూర్తం ఖరారు చేశారు. ఈ నెల 27న శ్రీరామనవమి సందర్భంగా నిజామాబాద్ లో ఉదయం 8 గంటలకు పార్టీని అధికారికంగా ప్రకటించనున్నారు. తెలంగాణలో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కవిత ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇక మార్చి 27 నే పార్టీ జెండా, ఎజెండాతోపాటుగా ఎన్నికల్లో పోటీ చేసేందుకు పార్టీ గుర్తును కూడా ప్రకటించనున్నారు.

## విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడండి..



సిరిసిల్ల : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను చుట్టుముట్టిన విద్యుత్ సంక్షోభం నుంచి నేతన్నలను కాపాడాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్రావులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి, ఇం ధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల పవర్ లూమ్ యూనిట్లపై ఉన్న విద్యుత్ బకాయిలు, సర్చార్జిల భారంపై ఆయనకు సమగ్రంగా వివరించేలా లేఖను అందజేసి, మాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. సిరిసిల్ల పట్టణం రాష్ట్ర వస్త్ర పరిశ్రమకు గుండెకాయవంటిదని, గతంలో ఇక్కడ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడిన చేదు జ్ఞాపకాలను డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో 25 హెచ్పీ వరకు విద్యుత్ సబ్సిడీ పెంచడం వల్ల పరిశ్రమ నిలదొక్కుకుందని, అయితే ప్రస్తుతం విద్యుత్ అధికారులు విధిస్తున్న బ్యాక్ బిల్లింగ్ భారం వల్ల వేలాది కుటుంబాల జీవనోపాధి ప్రమాదంలో పడిందని వివరించారు.2016 నుండి 2024 వరకు ఉన్న కాలానికి సంబంధించి సుమారు 127 ఎస్ఎస్ఐ యూనిట్లపై అధికారులు రూ. 19 కోట్ల బ్యాక్ బిల్లింగ్ భారం మోపారని, అది సర్చార్జిలతో కలిపి ఇప్పుడు రూ. 38 కోట్లకు చేరిందని కేటీఆర్ ఎర్కొన్నారు. ఈ భారీ బకాయిలను చెల్లించలేక అనేక యూనిట్లు బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# పీఎంవో అత్యవసర ఆదేశాలు28న

# ఏపీ అసెంబ్లీ ప్రత్యేక భేటీ..

అమరావతి:ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు తాజాగా ముగిశాయి. అయితే ఈ నెల 28న అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం కావాలని నిర్ణయ ించింది. ఈ మేరకు ప్రభుత్వం ఒక్కరోజు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తోంది. ఈ భేటీ వెనుక ప్రధానమంత్రి కార్యాలయం నుంచి వచ్చిన అత్యవసర ఆదేశాలు ఉన్నట్లు సమాచారం. అయితే ప్రధాని కార్యాలయం ఈ ఆదేశాలు ఎందుకు ఇచ్చింది, ఈ ప్రత్యేక సమావేశంలో ఏం చర్చించ బోతున్నారనేది ఇప్పుడు చూద్దాం..ఆంధ్రప్రదేశ్ రాజధానిగా గతంలో అమరావతి టీడీపీ సర్కార్ ఖరారు చేసినా కేంద్రం పార్ల మెంట్ లో ఆమోదించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయకపోవడంతో వైసీపీ ప్రభుత్వం రాగానే దాన్ని మార్చి మూడు రాజధానుల ఏర్పాటుకు సిద్ధమైంది. దీంతో ఈసారి అలాంటి తప్పిదాలు జరగకుండా కూటమి ప్రభుత్వం పలు జాగ్రత్తలు



తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఏపీ పునర్ విభజన చట్టాన్ని సవరించి ఏపీని రాజధానిగా చేర్చాలని కేంద్రాన్ని కోరుతోంది. దీంతో కేంద్రం కూడా తగు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా అమరావతిని ఏపీ రాజధానిగా గుర్తిస్తూ పార్లమెంట్ లో చట్ట సవరణ బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. దీనికి ముందు ఏపీ అసెంబ్లీ నుంచి పార్లమెంట్ కు ఓ తీర్మానం వెళ్లాల్సి ఉంది. అది లేకుండా పార్లమెంట్ లో కేంద్రం నేరుగా సవరణ బిల్లు పెట్టి రాజధానిని గుర్తించడం సాధ్యం కాదు. ఈ మేరకు న్యాయనిపుణులు ఇచ్చిన సలహా మేరకు రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం వెంటనే చేసి పంపాలని రాష్ట్ర ప్రభుత్వానికి పీఎంవో సమాచారం ఇచ్చింది. దీంతో ఈ నెల 28న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ తీర్మానం చేస్తారు. అనంతరం దీన్ని కేంద్రానికి పంపుతారు. దీని ఆధారంగా పార్లమెంట్ లో కేంద్రం చట్ట ఆమోదిస్తుంది.

గురువారం,
మార్చి 26, 2026
నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# అక్రమ అరెస్ట్ లతో విద్యార్థి ఉద్యమన్ని ఆపలేరు

**- ప్రజాపాలనలో అక్రమ అరెస్టుల?**
**- ఎస్ఎఫ్ఐ షాద్ నగర్ టౌన్ సెక్రెటరీ శివశంకర్**




**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్25:** షాద్ నగర్ పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా షాద్ నగర్ లో ఉన్నటువంటి ఎస్ఎఫ్ఐ నాయకులకు ముందస్తు అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తూన్నాం...ఒక పక్క విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని చెప్తా ఉంటే విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు.ప్రభుత్వ విద్యారంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేయాలని విద్యారంగానికి కొఠారి కమిషన్ ప్రకారం 30 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేయడం జరిగింది.కానీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం 20 శాతం కూడా విద్యకు నిధులు కేటాయించకుండా 8% శాతం మాత్రమే నిధులు కేటాయించడం ప్రభుత్వ విద్యాసంస్థలని తుంగలో తొక్కడమే అని చెప్పి ఎస్ఎఫ్ఐగా తెలియజేస్తా ఉన్నాం.కాబట్టి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్ళు తెరిచి ప్రభుత్వ విద్యా రంగంపై దృష్టి సారించాలని ఎస్ఎఫ్ఐకోరుతాఉన్నాం.ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ షాద్నగర్ టౌన్ ఉపాధ్యక్షులు ఆదిల్ ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్, సాయి అరెస్టయ్యారు.

# న్యాయవాదుల సంక్షేమం కోసం కృషి చేస్తా

**- రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు ముద్దసాని సహోదర రెడ్డి**
**- హనుమకొండ జిల్లా న్యాయవాదుల ఘన సన్మానం**






**నమస్తే భారత్: వరంగల్ (మూర్తి)**
సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తిలో కొనసాగుతున్న న్యాయవాదుల రక్షణ, సంక్షేమం కోసం కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సీనియర్ న్యాయవాది ముద్దసాని సహోదర్ రెడ్డి అన్నారు. హోరా హోరీగా జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి గెలిచిన ఏకైక నాయకుడు ముద్దసాని సహోదర్ రెడ్డి కి హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ ఆద్వర్యంలో పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాలతో, పోటోలు బహుకరించి మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా సహోదర్ రెడ్డి మాట్లాడుతూ 45 సంవత్సరాల నా న్యాయవాద వృత్తిలో ఎన్నో పదవులను అనుభవించి న్యాయవాదుల హక్కుల కోసం పోరాడానని, న్యాయవాదుల సంక్షేమం, రక్షణ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి న్యాయవాదుల సంక్షేమ నిధిని పెంచుతానని, జూనియర్ న్యాయవాదులకు స్టైఫండ్ కోసం కృషి చేస్తానని, 41 సి ఆర్ పి సి వల్ల న్యాయవాదులతో పాటు సామాన్య ప్రజలకు చాలా నష్టం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వంలోని ఎమ్మెల్యే, మంత్రులతో చర్చించి 41 సి ఆర్ పి సి ఎత్తివేసేందుకు కృషి చేస్తానని, కొత్తగా న్యాయవాద వృత్తిలోకి వచ్చే వారు వృత్తిలో నిలదొక్కుకునేందుకు శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన హనుమకొండ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ మాట్లాడుతూ వరంగల్ నుండి 11 మంది పోటీ చేయగా ఏకైక వ్యక్తి సహోదర్ రెడ్డి గెలిచి పోరాట జిల్లా వరంగల్ ప్రతిష్టను కాపాడాడని అన్నారు. తనకున్న అనుభవంతో రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ కావాలని, రెండు తరాల న్యాయ వ్యవస్థకు సాక్షిగా నిలిచిన సహోదర్ రెడ్డి న్యాయవాదుల సంక్షేమం కోసం మరింత కృషి చేయాలని అన్నారు. బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి నాగేంద్ర ఆధ్వర్యంలో మహిళా బార్ హాల్ లో జరిగిన సన్మానంలో సహోదర రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వరంగల్ జిల్లా నుండి మహిళలు కూడా బార్ కౌన్సిల్ కు పోటీ చేసి గెలవాలని, అందుకు నా సహకారం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొత్త రవి, ఉపాధ్యక్షులు రమేష్, సంయుక్త కార్యదర్శి అంబేద్కర్, బార్ అసోసియేషన్ నాయకులు వేద కుమారి, స్వాతి, న్యాయవాదులు అంబరీష్ రావు, చిల్లా రాజేంద్రప్రసాద్, శ్యాం సుందర్ రెడ్డి, గంగాదర్ రావు, చిదంబర్ నాథ్, శ్రీధర్ రెడ్డి, చకిలం ఉపేందర్, సాయిని నరేందర్, నాగేంద్ర, కళకోట్ల నిర్మల జ్యోతి, రత్న మంజుల, సుశీల, స్వప్న, వనజ, పద్మావతి, టి సి సుజాత, జన్ను పద్మ, రజని, భాగ్య, రమాదేవి, అనిత, జన్ను ప్రభాకర్, సన్నీ, నారాయణ రావు, రాహుల్, లోకేష్, లింగమూర్తి పాల్గొన్నారు

# రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు

**- పుట్టు వెంట్రుకల కార్యక్రమానికి హాజరై చిన్నారుడిని ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి**





**(ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
తేదీ 25.03.2026 బుధవారం తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధిలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన సారలమ్మ పూజారి కాక ప్రశాంత్ - రమ్య ఏకైక కుమారుడు ప్రేయాన్స్‌కు పుట్టు వెంట్రుకల కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి చిన్నారుడిని ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో మేడారం సర్పంచ్ , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్ , తాడ్వాయి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొ0ది సరిత , కామారం సర్పంచ్ కోర్నబెల్లి సావిత్రి , మండల యువజన నాయకులు చర్ప నేతాజీ , గొంది కిరణ్ , సంపత్ , నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# మార్చ్ 25 బ్లాక్ డే పెన్షనర్స్ వాలిడేషన్ ఆక్ట్ 2025

**ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపు**





**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 25:**బుధవారం మార్చ్ 25 బ్లాక్ డే... పెన్షనర్స్ వాలిడేషన్ ఆక్ట్ 2025 గురించి ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు, జిల్లా కలెక్టర్ల ద్వారా ,తాలూకా స్థాయిలో ఆర్డీవోల ద్వారా, మండల ఎమ్మార్వోల ద్వారా పెన్షన్ వాలిడేషన్ ఆక్ట్ 2025 రద్దు చేయాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి మహా వినతి పత్రం పంపించడం భాగంగా షాద్ నగర్ యూనిట్ పెన్షనర్స్ అసోసియేషన్ బుధవారం స్థానిక ఆర్డిఓ కి ఎమ్మార్వో కి మెమొరండం సమర్పించనైనది.ప్రధాన సమస్యలు 1)పెన్షన్ వాల్యుయేషన్ 25 రద్దు చేయాలి 2) 398 టీచర్లకు నేషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి 3)కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా పెండింగ్ డీఏలు విడుదల చేస్తూ నూతన పిఆర్సి ప్రకటించి 1-7-23 నుండి అమలు చేయాలి 4) 2024తర్వాత రిటైర్డ్ అయిన పెన్షన్నర్ లకు ఏక మొత్తంలో పెన్షన్ బెనిఫిట్స్ విడుదల చేయాలి.పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి. పెన్షన్ సమస్యల తక్షణ పరిష్కారాలకై పెన్షనర్ల ప్రత్యేక డైరెక్టర్ ఏర్పాటు చేయాలి.6)20 సంవత్సరాల సర్వీస్ కే పూర్తి పెన్షన్ చెల్లించాలి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ వెల్దండ రామారావు. ప్రధాన కార్యదర్శి నందిగామ సురేష్ కుమార్ .ఆర్థిక కార్యదర్శి శ్రీ పి సుధాకర్ రెడ్డి, సీనియర్ సిటిజన్స్ మండల అధ్యక్షులు జనార్ధన్ ,పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, గణేష్ కుమార్ ,కార్యవర్గ సభ్యులు శ్రీమతి రమాదేవి, శ్రీ రంగరాజు కుమార్ శ్రీ నాగేశ్వర్ సభ్యులు ప్రతాప్ రెడ్డి ,శ్రీ అనిల్ కుమార్ ,శ్రీ రామిరెడ్డి గారు ,శ్రీ నారాయణ శ్రీమతి గిరిజశ్రీ జగన్ దారు, శ్రీమతి సువర్ణ తదితరులు పాల్గొన్నారు,

# కరాటే పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన గోగు నందు ప్రియ విద్యార్థిని అభినందించినారు ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు

**- సూర్య ఫోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫీ స్వచ్ఛంద సంస్థ గ్రౌండ్లో ఆదివారం ఇంటర్ జోనల్ కరాటే ఛాంపియన్షిప్ జరిగింది**



**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్** ఈ కరాటే పోటీలకు కోచ్ కరాటే మాస్టర్ నాలి స్వామి కాటాపూర్ స్కూల్ నుండి గోగు నందు ప్రియ, (8వ తరగతి చదువుతున్న ) అటెండ్ అయి గోల్డ్ మెడల్స్ సాధించింది. గోగు నందు ప్రియకు మంగళవారం నాడు కాటాపూర్ స్కూల్లో ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు , స్కూల్ ప్రధానచార్యులు బాణాల సుధాకర్ మరియు టీచర్స్ అభినందించి గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలికల ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో అవసరం అని ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకో వాలి అనిఅన్నారుఈ కార్యక్రమంలో టీచర్స్ సక్కు వీస.అక్బర్ పాషా వీ.జీవన్ లాల్ ఖ.సమ్మయ్యా. విజయ .ఐ. జయపాల్ా. వెంకటేశ్వర్లు జీ.శాంసన్ ా. పాపరావు .+. శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# సెట్విన్ కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి సతీమణి వాకిటి లలిత.






**నమస్తే భరత్,,25=3=2026=నారాయణపేట జిల్లామక్తల్** నియోజకవర్గం లోనివిద్యార్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచన..తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవతో తన సొంత నిధుల నుంచి మక్తల్ నియోజకవర్గం లో పూర్తి ఉచితంగా సెట్విన్ వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం ను ఏర్పాటు చేయగా... కంప్యూటర్ టైలరింగ్ మగ్గం వర్క్ బ్యూటీషియన్ కోర్సులలో 240 మంది విద్యార్థులకు ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి వాకిటి లలిత సూచించారు. బుధవారం మక్తల్ పట్టణంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న సెట్విన్ కేంద్రంను వాకిటి లలిత సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆమెకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం కంప్యూటర్, టైలరింగ్, జర్దోసి మగ్గం వర్క్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచితంగా శిక్షణ పొందుతున్న 240 మంది విద్యార్థులను స్వయంగా కలుసుకొని అందుతున్న శిక్షణ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారికి ఉచిత నోట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా వాకిటి లలిత మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతం నుంచి మహిళలు స్వయం ఉపాధి పొందేందుకుగాను వివిధ విభాగాల్లో మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో ఉచిత శిక్షణను అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మూడు నెలల పాటు శిక్షణ అందించి హైదరాబాద్ సెట్విన్ కేంద్రం చే పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ సర్టిఫికెట్ అందిస్తామని, దీంతో పాటు ఉపాధి పొందేందుకు బ్యాంకు రుణాలు సైతం అందిస్తుందని భరోసా ఇచ్చారు. విద్యార్థులు ఆయా రంగాల్లో రాణించి, స్వయం ఉపాధి పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు జిల్లా సెట్విన్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ విజయ్ కుమార్, మక్తల్ సెట్విన్ ట్రెయినర్లు తిమ్మన్న, వీరమ్మ, స్వప్న ,ఫర్హానా, సిబ్బంది ప్రవీణ్, లక్ష్మి, స్థానిక వార్డు కౌన్సిలర్ కలాల్ శ్రీ విద్య నిరంజన్ గౌడ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలంబిన్ ఉమర్, నాయకులు నాగరాజు, పూజ శివ, ఓబులేష్ ,కల్లూరి గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుడు రాము ఔదార్యం..

**- ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి 10వేల విలువ గల క్వింటా బియ్యం నిత్యాసర వస్తువుల అందజేత**

**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీకే ఓసి 2 లో ఈపి ఆపరేటర్ గా పనిచేస్తున్న మడ్డి రాము దివ్య దంపతులకు కుమార్తె జోషిక జన్మదిన వేడుకలు అశ్వాపురం ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమంలో ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టినరోజు వేడుకలు సందర్భంగా వృద్ధులకు సహాయం చేయాలనే తమ కుమార్తె జోషిక అభ్యర్థన మేరకు తల్లిదండ్రులు పదివేల రూపాయలు విలువగల క్వింటా బియ్యం నిత్యాసర వస్తువులు వృద్ధాశ్రమానికి అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. చిన్నారికి అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ... వృద్ధాశ్రమం నిర్వహణ అనేది వ్యయ ప్రయాసలతో కూడుకున్నదని దాతల సహకారంతో విజయవంతంగా నడిపిస్తున్న షేక్ షహనాజ్ మేహరాజ్ దంపతులను ఆయన అభినందించారు. వేసవి నేపథ్యంలో వృద్ధులు తగు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఉద్యోగి షేక్ గఫూర్,



బంధు వులు ఎం సత్యం, సాంబ లక్ష్మి, వృద్ధాశ్రమం నిర్వాహకులు షేక్ షహనాజ్, మేహరాజ్ పాల్గొన్నారు.

# దేవాలయ సింహద్వారం భక్తి,విశ్వాసం మరియు సంప్రదాయాలకు ప్రతీక

**- ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**

**- దేవుని గుడి తండాలో వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం దేవాలయ సింహద్వారం ప్రారంభోత్సవం**





**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 25:** దేవాలయ సింహద్వారం అనేది దేవాలయానికి ప్రవేశ ద్వారం మాత్రమే కాదని,అది మన భక్తి,విశ్వాసం మరియు సంప్రదాయాలకు ప్రతీకని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కేశంపేట మండలం దేవుని గుడితండాలో శ్రీ లక్ష్మీఅలివేలుమంగా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సింహద్వారా ఆవిష్కరణ మరియు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజకార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,దేవునిగుడితండా సర్పంచ్ సుజాత హన్మంత్ నాయక్,పోమాల్ పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి,ఇప్పలపల్లి సర్పంచ్ జంగయ్య,మాజీ సర్పంచ్ ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి రాంచదర్, ఉపసర్పంచులు రవి నాయక్,జ్యోతి నరేందర్ రెడ్డి,నాయకులు బద్రునాయక్, నరేందర్,రామకృష్ణ హన్మంత్,శ్రీను,రతన్,దేవునిగుడి తాండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రామనవమి,పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు : ఎస్పీ రోహిత్ రాజు

**నమస్తే భారత్: భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**



ఈ నెల 27వ తారీకున భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం,మిథిలా స్టేడియంలో జరగనున్న రామనవమి మరియు మరుసటి రోజు 28న జరగనున్న పట్టాభిషేకం ఉత్సవాలకు పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను పూర్తిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ రోజు భద్రాచలంలోని ఏఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సంబంధిత అధికారులతో



సమన్వయం పాటిస్తూ ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ అధికారులు,సిబ్బంది అందరూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు.సెక్టార్ల వారీగా ఇన్చార్జ్ అధికారులు తమ క్రింది స్థాయి సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ విషయంలో పటిష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసారు.సుమారుగా 2000 మంది పోలీసులతో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలియజేసారు.భక్తుల కొరకు పార్కింగ్ స్థలాలు,లడ్డూ కౌంటర్లు,సెక్టార్ల వివరాలను తెలియజేస్తూ జిల్లా పోలీసుల తరపున ప్రత్యేకంగా ఒక ¬= కోడ్ ను, అదేవిదంగా ఆన్లైన్ లింకు ను రూపొందించడం జరిగిందని తెలిపారు.కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని విజ్ఞప్తి చేశారు.

# భక్తి మనసుకు బలం, సమాజానికి ఐక్యత

**- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**- కేశంపేటలో శ్రీ సీత రామాంజనేయ దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్టలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**







**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్25:** కేశంపేట మండలకేంద్రంలోని శ్రీ సీత రామాంజనేయ దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించబడింది. ఈ శుభకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ పీఎసీఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, స్థానిక సర్పంచ్ శ్రీశైలం, మాజీ సర్పంచులు వెంకట్ రెడ్డి, యాదగిరి రావు, నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, నాయకులు జమాల్ ఖాన్, దర్శన్, జగన్ రెడ్డి, రామకృష్ణ, ప్రవీణ్ రెడ్డి, బైకని శేఖర్, నరేష్ యాదవ్, శ్రీను, వెంకటేష్, రాము, జగన్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**- విద్యాశాఖకు మంత్రి కేటాయించాలి**

**- పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలి**

**విద్యార్థులపై అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ ఆగ్రహం**



**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్25:** విద్యారంగానికి బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపునిచ్చిన "చలో అసెంబ్లీ" ముట్టడిని అడ్డుకోవడం మరియు విద్యార్థి నేతలను అక్రమంగా అరెస్టు చేయడం సిగ్గుచేటని ఏఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు ఆకాష్ నాయక్ తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు ప్రతాపం చూపడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధమని ఆయన మండిపడ్డారు.?నేడు హైదరాబాద్లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆకాష్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి, గొంతు నొక్కే ప్రయత్నం చేయడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కేవలం విద్యారంగంపై బడ్జెట్ కేటాయింపులను నిరసించినందుకే విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం అన్యాయమని ధ్వజమెత్తారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివస్తున్న విద్యార్థి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం, అదుపులోకి తీసుకోవడం ప్రభుత్వ నిరంకుశత్వానికి సాక్ష్యం.పోలీసుల లాఠీలకు, అరెస్టులకు విద్యార్థి లోకం భయపడదని.. విద్యారంగం పట్ల ప్రభుత్వం చూపుతున్న వివక్షను ప్రతిఘటించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. అదుపులోకి తీసుకున్న విద్యార్థులందరినీ వెంటనే విడుదల చేయాలని, అలాగే విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.?విద్యార్థి శక్తిని అణచివేయడం ఏ ప్రభుత్వానికీ సాధ్యం కాదని, బడ్జెట్ కేటాయింపులపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చే వరకు తమ పోరాటం ఆగదని ఆకాష్ నాయక్ హెచ్చరించారు. ఈ అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ నుంచి ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ నాయక్, ప్రకాష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ మహిళలపై కులోన్మాద దాడులు, హత్యలు అరికట్టాలి

**డాక్టర్ చందా మహేష్, జిల్లా అధ్యక్షులు తుడుందెబ్బ**

**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తేభారత్**



తాడ్వాయి మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చందా మహేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీ మహిళలపై అనాదిగా కులోన్మాద దాడులు, హత్యలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఇటీవల పెంచికల్పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ యువతి ఆత్రం సమ్మక్కను ప్రేమ పేరుతో మోసం చేసి హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనలో నిందితుడు కెల్కారి జలపతి మరియు అతనికి సహకరించిన కుటుంబ సభ్యులపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.నాలుగు సంవత్సరాల క్రితం ఆత్రం సమ్మక్కను ప్రేమ వివాహం చేసుకున్న జలపతి, తరువాత ఆమెను మోసం చేసి, కుటుంబ సభ్యులతో కలిసి దాడి చేసి ఇంటి నుండి పంపించివేశాడని తెలిపారు. ఈ ఏడాది మళ్లీ వివాహం చేసుకుంటానని నమ్మించి, ఆమెను గర్భవతిని చేసిన అనంతరం పెళ్లి చేసుకోవాలని అడిగినందుకు కుల వివక్షతో హత్య చేసినట్టు ఆదివాసి సంఘాల నిజనిర్ధారణలో తేలిందని చెప్పారు.ఈ కేసును ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపించి, నిందితుడికి కఠిన శిక్ష విధించాలని కోరారు. బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్ గేషియా, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆదివాసీ మహిళల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక చట్టం అమలు చేయాలని కోరుతూ, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ మహిళల సాధికారిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క ఆదేశాల మేరకు , జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు

**- రామాలయం శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామీ వార్ల విగ్రహ ప్రతిష్ఠపన కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి**









**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**

తేదీ: 25.03.2026 బుధవారం తాడ్వాయి మండలం , ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధిలోని ఊరట్టం కాలనీలో శ్రీ రామ నవమి సందర్భంగా (ఎస్ఎన్ఎస్ డెవలపర్స్) ఆలయ నిర్మాణ కర్త కుమారి సబితా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామాలయ శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామీ వార్ల విగ్రహ ప్రతిష్ఠపన కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి వారికి ఘన స్వాగతం పలికిన ఊరట్టం సర్పంచ్ కొమరం శైలజ అనంతరం వారికి శాలువాతో సత్కరించి సన్మానం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కామారం సర్పంచ్ కోర్నబెల్లి సావిత్రి , తాడ్వాయి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొ౦ది సరిత , కాంగ్రెస్ పార్టీ నాయకులు , గ్రామస్తులు , పాల్గొన్నారు

# మెడికల్ షాపు సంఘం అధ్యక్షుడిగా మనోహార్

**ఖానాపురం మార్చి25 ( నమస్తే భారత్ ) :**



ఖానాపురం మండల మెడికల్ యజమానుల సంఘం అధ్యక్షుడిగా శ్రీశ్రీనివాస మెడికల్ అండ్ జనరల్ స్టోర్ ఖానాపురంనకు చెందిన నెల్లూరి మనోహార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఖానాపురం మండల కేంద్రంలో ఖానాపురం మండల మెడికల్ యజమానుల సంఘం వార్షిక సమావేశం జరిగింది. ఈసందర్భంగా మండల మెడికల్ యజమానుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన మనోహార్ రెండు సంవత్సరాలు పదవీలో కొనసాగనున్నాడు.ఈసందర్భంగా మనోహార్ మాట్లాడుతూ మండలంలోని కెమిస్ట్రీ మిత్రులందరు తమ సహకారంతో అధ్యక్షుడిగా నియమితులైన నాకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. మెడికల్ షాపులకు సంబందించిన సమస్యలపై అందరి సహకారంతో పరిష్కారానికై కృషి చేస్తానన్నారు. ఈసమావేశంలో కెమిస్ట్రీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ ,రవీందర్ ,వెంకన్న ,కుమారస్వామి,అసిఫ్ ,షబ్బీర్ ,సతీష్ ,సహదేవ్ ,ఫయాజ్ ,రాజేష్ ,రాజ్ కుమార్ ,భాగ్యలక్ష్మి ,జిలానీ తదితరులు పాల్గోన్నారు

## మేడారం తల్లులను దర్శించుకున్న గోదావరి రివర్ మేనేజటమెంట్ బోర్డు చైర్మన్ బి పి పాండే



**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్** నీటిపారుదల శాఖ ఢిల్లీ నుండి గోదావరి రివర్ మేనేజ్ మెంట్ బోర్డు చైర్మన్ బి పి పాండే ఆధ్వర్యంలో మేడారం సమ్మక్క సారాలమ్మ తల్లులను దర్శించుకున్నారు డోలి వాయిద్యాలతో స్వాగతం పలికి సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన సురేందర్ శాలువా, కండువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమం లో బోర్డు మెంబెర్ రంగరాజన్, బోర్డు కార్యదర్శి సతీష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోహన్ రావు, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఇంజనీర్ లు పాల్గొన్నారు

## కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుచేయించిన నూతన సర్పంచ్

**నమస్తే భారత్ :-మరిపెడ** మహబూబాబాద్ మరిపెడ తండ ధర్మారం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను నూతనంగా గెలుపొందిన సర్పంచ్ గుగులోతు బాబునాయక్ పరిష్కరించారు. కొంత కాలంగా విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామస్తులు ఈ విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సర్పంచ్, విద్యుత్ అధికారులతో మాట్లాడి, కొత్త ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వైపల్యశీతో సమ్మక్క పూజారి కుమారునికి తీవ్రంగా గాయలు అయినాయి





**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**మేడారం గద్దెల వద్ద నాసిరకం పనులు ప్రభుత్వం వైపల్యంతో డ్యూటీలో ఉన్న సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన రానా రమేష్ కుమారునికి కాలు మీద దిమ్మలు పడటం తో రెండు చోట్ల కాలు ఇరిగింది గాయాలు అయ్యాయి అని బాధితునికి వైద్య ఖర్చులు ప్రభుత్వం ఇవ్వాలి అని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన సురేందర్ డిమాండ్ చేశారు

## రైతు లోకసాని పద్మారెడ్డికి అరుదైన గౌరవం.. ఛాంపియన్ ఫార్మర్ అవార్డు



**నల్లగొండ :** నల్లగొండ జిల్లా దేవరకొండ ప్రాంతంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన రైతు లోకసాని పద్మా రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. ఆయనకు జాతీయస్థాయిలో ఛాంపియన్ ఫార్మర్ అవార్డు వచ్చింది. ఈ నెల 24 , 25 తేదీల్లో ఘజియాబాద్‌లో నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అండ్ నాచురల్ ఫార్మింగ్ సెంటర్లో జరిగిన రెండు రోజుల సెమినార్, ఎగ్జిబిషన్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆయనకు ఛాంపియన్ ఫార్మర్ అవార్డును ప్రకటించింది.

పోలేపల్లిలో తన వ్యవసాయ క్షేత్రంలో 12 ఎకరాల విస్తీర్ణంలో కుంకుడు సాగు చేయడం ద్వారా లోకసాని పద్మారెడ్డికి దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది . కేంద్ర వ్యవసాయ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘజియాబాద్‌లో రెండు రోజులపాటు ఆర్గానిక్, న్యాచురల్ ఫామింగ్‌పై జరిగిన సెమినార్‌లోనూ ఆయన మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరించారు. మొదటి నుంచి సహజ వ్యవసాయం ద్వారానే ఆయన ఎలాంటి రసాయనాలు, పురుగు మందులు వినియోగించకుండా బత్తాయి , జామ, కుంకుడు, ఉసిరి, సీతాఫలం, కొబ్బరి తోటలను సాగు చేస్తున్నారు.

ఆర్గానిక్ ఫార్మింగ్‌లో లోకసాని పద్మారెడ్డి చేస్తున్న కృషిని గుర్తించి కేంద్ర వ్యవసాయ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని నేషనల్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అండ్ నేచురల్ ఫార్మింగ్ రిసెర్చ్ సెంటర్ ఆయనకు జాతీయస్థాయిలో ఛాంపియన్ ఫార్మర్ అవార్డును ప్రకటించింది . ఇప్పటికే లోకసాని పద్మారెడ్డికి మిలియనీర్ ఫార్మర్ అవార్డ్, వనమాలి అవార్డులు వచ్చాయి. జాతీయస్థాయిలో ఛాంపియన్ ఫార్మర్ అవార్డు అందుకున్న లోకసాని పద్మారెడ్డికి స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు.

# తుడుందెబ్బ సమావేశాలు లంబాడీలు చెప్తే మహబూబాద్ పోలీసు శాఖ అడ్డుకోవడం విడ్డూరంగా ఉంది

### ఆర్టికల్ 19 బావ ప్రకటన స్వేచ అసలు ఉందా? లేదా?



**ములుగు జిల్లా (ప్రతినిధి)నమస్తే భారత్**
బలిసిన లంబాడీల రాజకీయ కుట్రల పక్షమే కాంగ్రెస్ పాలనఅక్రమ అరెస్టు లు చేపించే లంబాడీల వెకిలి చేష్టలు తుడుందెబ్బ ఉద్యమాన్ని అపలేవుఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జాతీయ మరియు రాష్ట్ర కమిటీల తేదీ:11/03/2026 మేడారం డిక్లరేషన్ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల్లో 18 జిల్లా కమిటీలు,175 మండల కమిటీలు 2000 గ్రామ కమిటీల నిర్మాణం చేయడంలో భాగంగా తేదీ: 15 /3 / 2026న ములుగు జిల్లా కమిటీని పూర్తిచేసుకుని రెండవ దఫలో తేదీ 22/3/ 2026 న మహబూబాబాద్ జిల్లా కమిటీ నిర్మాణం చేయడంలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలో వీర భద్ర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశానికి వెళ్లే క్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి ఆదివాసి కళా సమితి రాష్ట్ర నేత యునేని మధు విద్యార్థి నేత గొంది రాకేష్ లను పోలీసులు మార్గం మధ్యలో అడ్డుకొని మీకు అనుమతి మీటింగ్‌కి వెళ్లే అనుమతి లేదని పైనుండి ఆర్డర్ అని అడ్డుకొని పోలీస్ స్టేషన్‌కి తరలించి అక్రమ అరెస్టు చేసి బైండోవర్ చేయడం జరిగిందని అన్నారు అనంతరం అరెస్టు కాబడిన రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి అరుణ్ కుమార్ జాతీయ ఉపాధ్యక్షులు పోడెం బాబు శాఖ రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవిలు మాట్లాడుతూ ఇది ప్రజాస్వామిక దేశమా? ప్రజాస్వామ్య పాలన ఈ రాష్ట్రంలో నడుస్తుందా? పాకిస్తాన్‌లో ఉన్నామ? తెలంగాణలో ఉన్నామా? అర్థం కాని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. జిల్లా కమిటీ ఎన్నిక సమావేశం కేవలం 50 నుంచి 60 మందితో జరిగే సమావేశాలను కూడ జరగనివ్వకుండా లంబాడీలు కుట్రలు చేస్తుంటే ఆ కుట్రలను పసిగట్టి ప్రజాస్వామ్య హక్కులను ప్రాథమిక హక్కులను స్వేచ్ఛ హక్కులను భంగం కలగకుండ చూడాల్సిన ప్రభుత్వం మరియు ఇంటలిజెన్స్, పోలీస్ శాఖ ఏకంగా తుడుం దెబ్బ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్ బుక్ చేసుకున్న దాన్ని కురవి పోలీస్ లు వెళ్ళి క్యాన్సల్ చేసి తుడుందెబ్బ మీటింగ్ కి ముందుగా మేము దరఖాస్తు చేసుకున్న ప్రకారం అనుమతి ఇచ్చి మళ్ళీ పోలీస్ లు పర్మిషన్ లేదని మా ప్రజాస్వామిక హక్కులను పోలీస్ శాఖ తన ఆధీనంలోకి తీసుకొని తుడుం దెబ్బ నేతలను తాడ్వాయి పోలీస్ స్టేషన్లో గూడూరు పోలీస్ స్టేషన్ లో కురవి పోలీస్ స్టేషన్ లో ఎక్కడికక్కడ నిర్బంధించడం ప్రజా స్వామ్య వ్యతిరేక చర్య అని అన్నారు. దీనిని పోలీస్ శాఖ పునర ఆలోచన చేయాలని అన్నారు. మాకు సమావేశాలు పెట్టి మా తుడుం దెబ్బ నిర్మాణాలు చేసుకునే హక్కు కూడ మీరే నిర్ణయం చేస్తే ఇక దీనికి ప్రజాస్వామ్యం అని పేరు ఎందుకని అన్నారు ఇది ప్రజా ప్రభుత్వము నా లంబాడా ప్రభుత్వము అని వీరుచుకుపడ్డారు ప్రభుత్వ యంత్రాంగం చేతుల మీద నడుస్తుందా లేక లంబాడ రాజకీయ కుట్రలు చేసే నాయకుల చేతిలో ప్రభుత్వాలు నడుస్తున్నాయ సమాధానం చెప్పాలని అన్నారు.ఆదివాసి ప్రాంతంలో భద్రాచలంలో పక్కా రాష్ట్రము వ్యక్తి కర్ణాటక సేవాలాల్ జయంతి వేడుకలు జరుపుతుంటే ఆదివాసి సంఘాలు వ్యతిరేకించిన గాని లంబాడీల పక్షాన చేరి దగ్గర ఉండి పోలీస్ శాఖ ఉత్సవాలు జరుపుతుంది. కోయల ఇలవేల్పు కురవి మల్లన్న సన్నిధిలో ఆదివాసీలు సమావేశం జరుపుకుంటే ఎందుకు పోలీస్ లు భద్రత ఇవ్వలేకపోతున్నారో సమాధానం చెప్పాలి అన్నారు. మొత్తం మీద లంబాడాల ఆధిపత్యం రాష్ట్రంలో చెలరేగిపోతుందని లంబాడీల వికృత చేస్తలే ప్రజాస్వామ్య వ్యవస్థ ముందు గెలుస్తున్నాయని కనీసం మీటింగ్ పెట్టుకోలేని పరిస్థితి రాష్ట్రంలో ఉంది అంటే ఇక ఆదివాసీల రిజర్వేషన్ల దోపిడి భూముల దోపిడి విద్యా ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో దోపిడి ఇంకా ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు ఆదివాసి సమాజం ఇప్పటికైనా గాని మేలుకోవలసిన అవసరం ఉందని లంబాడీల తొలగింపుకు వైపు ప్రతి గూడెం కదలవలసిన అవసరం ఉందని అన్నారు రాజకీయ పార్టీల కావాల్సింది లంబాడీల ఓట్లని లంబాడీల ఓట్లు అధికంగా ఉన్నాయి కాబట్టి వారి ఆదివాసీలు అంటే చులకన అని అన్నారు అన్నింటికీ లెక్కలు తేలుస్తామని లెక్కలు తేల్చడానికే రాష్ట్రవ్యాప్త తుడుం దెబ్బ ఉద్యమ నిర్మాణం జరుగుతుందని నేతలు పేర్కొన్నారు వికృత చేష్టలు వెకిలి నవ్వులు లంబాడ దురహంకారం అన్నిటికీ ఫుల్ స్టాప్ పెట్టే రోజు త్వరలో తుడుం దెబ్బ చూపిస్తుందని అన్నారు అతి త్వరలో మహబూబాబాద్ జిల్లా కమిటీ తేదీని మళ్లీ ప్రకటించనున్నట్టు రాష్ట్ర కమిటీ పేర్కొందిఇప్పటికే లంబాడీలు ఎస్టీ లు అని సుప్రీం కోర్టుకి నోటీసులు పంపుతూ 1900 సంవత్సరం నుండే లంబాడీలు ఎస్టీ లు అని ఆదివాసి స్పెషల్ లీవ్ పిటిషన్ కొట్టిపారేయాలని రాష్ట్ర ప్రభుత్వం నివేదిక ఇచ్చి తన నిజ స్వరూపం ఏంటో బయట పెట్టింది అన్నారు రాజకీయ పార్టీ లు అన్ని జై సేవలాల్ అంటూ లంబాడీ ఊడిగం చేస్తున్న సందర్భంలో ఆదివాసీలు తన నెలను నమ్ముకొని యుద్ధంకి సిద్ధం అవ్వాలని పిలుపునిచ్చారు దీనిలో ఆదివాసి కళా సమితి నేతలు యునేని మధు విద్యార్థి నేత గొంది రాకేష్ లు ఉన్నారుకొప్పుల రవి ఆదివాసి విద్యార్థి సంఘం () రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ

# టేకులపల్లిలో ఘనంగా ‘గ్రంథాలయ పండుగ’ :విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు

**-తొలి గ్రంథాలయ సభ్యత్వం స్వీకరించిన సర్పంచ్ బోడ బాలు నాయక్**
**-త్వరలోనే గ్రంథాలయానికి నూతన భవనం:జిల్లా చైర్మన్ పసుపులేటి వీరబాబు**
**-99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సభ్యత్వ నమోదు**




**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి 25**
మండల కేంద్రమైన టేకులపల్లిలో ‘ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక–99 రోజుల కార్యచరణ’ను పురస్కరించుకొని శాఖా గ్రంథాలయంలో ‘గ్రంథాలయ పండుగ’ మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా తొలి గ్రంథాలయ సభ్యత్వాన్ని టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్ స్వీకరించి,సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. ”పుస్తకం ఒక మంచి స్నేహితుడితో సమానం.గ్రంథాలయంలో ఎంతో విలువైన విజ్ఞాన సంపద ఉంది. విద్యార్థులందరూ సెల్‌ఫోన్లకు,వ్యసనాలకు దూరంగా ఉండి,పుస్తక పఠనం ద్వారా తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి.క్రమశిక్షణతో కూడిన చదువుతోనే మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరు”అని పిలుపునిచ్చారు. టేకులపల్లి గ్రంథాలయానికి త్వరలోనే నూతన భవనాన్ని నిర్మించబోతున్నామని,ఆధునిక వసతులతో విద్యార్థులకు అందుబాటులోకి తెస్తామని ఆయన శుభవార్త చెప్పారు.టేకులపల్లి మండలంలో విద్యావంతులు అధికంగా ఉన్నారని,పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయాన్ని ఒక దేవాలయంగా భావించి కష్టపడి చదవాలని కోరారు.ఈ విద్యా చైతన్య కార్యక్రమంలో టేకులపల్లి ఉపసర్పంచ్ అనంతుల వసంత,వార్డు మెంబర్ కోకాయ,గ్రంథపాలకుడు ఆర్.నాగన్న,ఎంఆర్ఓ కార్యాలయ ఆర్.ఐ రత్తయ్య,రాధాకృష్ణ మరియు ఇతర విద్యావంతులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు:సేవాలాల్ సేన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ కృష్ణా నాయక్

**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి 25**
లంబాడీల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్టించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన’చలో అసెంబ్లీ’ముట్టడిని అడ్డుకోవడం,నాయకులను అక్రమంగా అరెస్టు చేయడంపై సేవాలాల్ సేన రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ కృష్ణా నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయన విలేకరులతో మాట్లాడారు.సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని కేవలం నల్లమల అడవి ప్రాంతంలోని మద్దిమడుగులోనే కాకుండా,రాష్ట్ర రాజధానిహైదరాబాద్ నడిబొడ్డున ప్రభుత్వం అధికారికంగా ప్రతిష్టించాలి.ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న గిరిజన సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని,అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని ఆయన హెచ్చరించారు.అరెస్టు చేసిన బంజారా సంఘాల నాయకులను ప్రభుత్వం ఎటువంటి నిబంధనలు లేకుండా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా’చలో అసెంబ్లీ’ కార్యక్రమా న్ని విజయవంతం చేసిన సేవాలాల్ సేన,లంబాడి హక్కుల పోరాట సమితి,సేవాలాల్ బంజారా సంఘం మరియు లంబాడి సేన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్,చుంచుపల్లి మండల అధ్యక్షులు భూక్యా రాంబాబు నాయక్,సీతారాం నాయక్,చిన్న నాయక్,హరి నాయక్,గుగులోతు హత్తి రామ్ నాయక్,కిరణ్ నాయక్ తదితరులు పాల్గొని తమ మద్దతును తెలిపారు.



# ఐఅండ్ పీఆర్ కమీషనరేట్ ముట్టడించిన కలం కార్మికులు

- జర్నలిస్టుల ర్యాలీ, ధర్నాతో దద్దరిల్లిన సమాచార భవన్
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య



**హైదరాబాద్,మార్చి 25 ( నమస్తే భారత్ ) :** జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా అనేక మంది జర్నలిస్టులు బుధవారం హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ(ఐఅఃడ్ పీఆర్) కమీషనర్ కార్యాలయం(సమాచార భవన్) ముట్టడించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"కార్యక్రమం పిలుపు మేరకు వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన జర్నలిస్టులు ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐఅండ్ పీఆర్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన జరిపారు. అనంతరం జర్నలిస్టులు ప్రధాన ప్రవేశ ద్వారం ముందు బైఠాయిం చారు.ఈ సందర్భంగా ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా జర్నలిస్టులు చేసిన నినాదాలతో సమాచార భవన్ దద్దరిల్లింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లుగా జర్నలిస్టుల పట్ల వివక్ష చూపుతుందని, జర్నలిస్టుల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేదని, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట



కూడా చెప్పకుండా, నిధులు కేటాయించకుండా దారుణమైన అన్యాయం చేసిందని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతంఇవ్వలేకపోయిందని ఆయన దుయ్యబట్టారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ పెన్షన్ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించలేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయకుండా మోసం చేశారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ, నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే రాష్ట్రవ్యాప్తంగా త్వరలో జర్నలిస్టుల చైతన్య యాత్రతో ప్రజల్లోకి వెళతామని మామిడి సోమయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడు జర్నలిస్టులను విస్మరించే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని అన్నారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఫెడరేషన్ రాష్ట్ర కో- కన్వీనర్లు బండి విజయకుమార్, వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపూరావు, నేషనల్ కౌన్సిల్ సభ్యులు జగదీశ్వర్,కృష్ణమాచారి, ఎర్రమిల్లి రామారావు, బి.మల్లేష్ ,రాష్ట్ర నాయకులు కే. పాండురంగారావు, పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ రఫీ, పద్మనాభరావు, ఉమామహేశ్వరరావు, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవి, కో- కన్వీనర్లు ఆర్.శ్రీనివాస్ గౌడ్, సంతోష్, బ్రహ్మం,మహిళా నాయకులు సాజిదా, మంజులారెడ్డి, శివపార్వతి, సుస్మిత, తీగవరపు శాంతి, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఐఅండ్ పిఆర్ డైరెక్టర్ కిషోర్ బాబు కు అందజేశారు.

# పోలవరం ప్రాజెక్టుకు నిధుల కొరత లేదు - వచ్చే ఏడాది జూన్?కి పూర్తి: కేంద్ర జలశక్తి కార్యదర్శి కాంతారావు



**పోలవరం** ప్రాజెక్టు నిర్మాణ పనులు చాలా వేగవంతంగా జరుగుతున్నాయని కేంద్ర జలశక్తి కార్యదర్శి కాంతారావు తెలిపారు. రాజమహేంద్రవరంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీ ప్రధాన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. పోలవరం పనులు పరిశీలించిన కాంతారావు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా నెలవారి ప్రణాళిక ఇచ్చినట్లు కాంతారావు వెల్లడించారు. 2027 జూన్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాలని అందుకు పనులు మరింత వేగంగా చేయాల్సి ఉందని చెప్పారు.నిర్మాణ పనులకు నిధుల కొరత లేదని కాంతారావు పేర్కొన్నారు. 70, 80 సివిల్ వర్క్‌లు నెలవారీ ప్రణాళికలో ఎలా చేయాలన్న అంశంపై సూచనలు చేసినట్లు ప్రభుత్వ, ప్రైవేటు ఏజెన్సీలు కలిసి ఎలా పని చేయాలన్న దానిపై ప్రణాళిక ఇచ్చామని ఎప్పటికప్పుడు పనుల పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు. దాదాపు అన్ని డిజైన్లకు క్లియరెన్స్ ఇచ్చామని ఒకటి రెండు పెండింగ్‌లో ఉన్నాయని స్పష్టం చేశారు. పనులు వేగంగా, నాణ్యతతో జరిగేలా సూచనలు ఇచ్చినట్లు కాంతారావు తెలిపారు.

పోలవరం ప్రాజెక్టుకు నిధుల కొరత లేదు – వచ్చే ఏడాది జూఁకి పూర్తి: కాంతారావు )

"పీపీఏకి కొత్త కార్యాలయం ప్రారంభించాం, సీఈవోను నియమించాం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలి. పోలవరం ప్రాజెక్టుకు నిధుల కొరత లేదు, పనులు వేగంగా జరగాలి. ప్రభుత్వ, ప్రైవేట్ ఏజెన్సీలు కలిసి ఎలా పని చేయాలని ప్రణాళిక ఇచ్చాం. పోలవరం ప్రాజెక్టు పనులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తాం. ప్రాజెక్టు పనులు నాణ్యతతో జరిగేలా సూచనలు అందించాం." – వివిల్ కాంతారావు, కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శిఅంతకుముందు పోలవరం ప్రాజెక్టును కాంతారావు నేతృత్వంలో ఉన్నతాధికారుల బృందం నేడు పరిశీలించింది. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ నూతన సీఈఓగా నియమితులైన సంజీవ్ వోహ్రా, ప్రస్తుత సీఈవో యోగేష్ పైథాంకర్?లతో కలిసి ఉన్నతాధికారుల బృందం ప్రాజెక్ట్ పనులను పరిశీలించి, సమీక్షించారు. తొలుత వ్యూ పాయింట్ వద్ద నుంచి ప్రాజెక్ట్ పనులను పరిశీలించి, అనంతరం మోడల్ హౌస్?కి చేరుకొని ప్రాజెక్ట్ నమూనాను చూశారు. అనంతరం స్పిల్ వే, ఎగువ కాపర్ డ్యామ్, బట్రెస్ డ్యామ్, డి హిల్, గ్యాప్ వన్, ఈసీఆర్ఎఫ్ గ్యాప్ వన్, డయాఫ్రమ్ వాల్ పరిశీలించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు సమావేశ మందిరంలో రాష్ట్ర జలవనరుల శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ప్రతినిధులతో అనుకున్న సమయంలో ప్రాజెక్ట్ పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు.

డిజైన్లకు వెంటనే అనుమతి ఇవ్వండి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పెండింగ్ డిజైన్లకు వెంటనే అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి కాంతారావును కోరారు. పోలవరం ప్రాజెక్టు పనుల పరిశీలనకు వచ్చిన కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వివిల్ కాంతారావును మంత్రి నిమ్మల రామానాయుడు రాజమహేంద్రవరంలో కలిసి ప్రాజెక్టు గురించి వివరించారు. కేంద్రం సహకారంతో పోలవరం ప్రాజెక్టు పనులను శరవేగంగా చేస్తున్నట్లు ప్రాజెక్టు నిర్మాణంతోపాటు నిర్వాసితుల కోసం సహాయ, పునరావాస పనులు వేగవంతం చేశామని తెలిపారు.

ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పెండింగ్ డిజైన్లకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు. సముద్రంలో ఏటా 3000 టీఎంసీల గోదావరి వరద జలాలు వృథాగా కలిసి పోతున్నాయని గుర్తు చేశారు. వాటిని వినియోగించుకునేలా పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టుకు తక్షణమే సాంకేతిక, ఆర్థిక అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే తుపానులు, సముద్రపు కోత, నదుల కోతకు గురవుతున్న ప్రాంతాలకు రక్షణకు సాయం చేయాలన్నారు. గోదావరి, కృష్ణా, పెన్నా, వంశధార, నాగావళి నదుల ఏటి గట్ల పటిష్టతకు సహకరించాలని కోరారు.అలాగే డెల్టా డ్రైన్స్‌తో పాటు, కాల్వలు సముద్రంలో కలిసే ముఖ ద్వారాల వద్ద పూడిక తీయడం, వెడల్పు చేయడానికి నిధులు సాయం అందించాలని మంత్రి నిమ్మల కేంద్ర జలశక్తి కార్యదర్శి కాంతారావును కోరారు. ఆల్మట్టి డ్యామ్ ఎత్తు సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున ఆర్ అండ్ ఆర్, భూ సేకరణకు కర్ణాటక ముందుకు వెళ్లకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సీకేఎం కళాశాలలో "జాబ్ మేళా " విజయవంతం

**వరంగల్ మార్చి 25 (నమస్తే భారత్ ) :** వరంగల్ పట్టణం లోని సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్ ఇండియా వారి ద్వారా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 400 మంది ఉద్యోగార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో చదువు పూర్తయ్యాక మంచి ఉద్యోగం పొందడం చాలా ముఖ్యమైందన్నారు. చాలామంది విద్యార్థులకు సరైన మార్గదర్శనం లేకపోవడం వల్ల వారు అవకాశాలనుకోల్పోతున్నారన్నారు. అటువంటి వారికి జాబ్ మేళా ఎంతో ఉపయోగపడుతుందని ఈ జాబ్ మేళా ద్వారా విద్యార్థులు మరియు పూర్వ విద్యార్థులు వివిధ కంపెనీల గురించి తెలుసుకోవడం, తమ కమ్యూనికేషన్స్ మెరుగుపరుచుకోవచ్చ నన్నారు. నేరుగా ఉద్యోగం ఇంటర్వ్యూ ద్వారా పొందవచ్చు అని తమ కెరీర్ దశను నిర్ణయించుకోవచ్చని చెప్పారు. వరంగల్, హనుమకొండ మరియు కాజీపేట ప్రాంతాల నుండి కూడా ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లమా, బి ఫార్మసీ, డి ఫార్మసీ, అలాగే బీటెక్ చదివినటువంటి విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా మ్యాజిక్ బస్సు ఇండియా ఫౌండర్ రాకేష్ మాట్లాడుతూ దాదాపు ఈ జాబ్ మేళాలో 15 కంపెనీల మేనేజర్లు రావడం జరిగిందన్నారు. వారు



ఉద్యోగం ఆశించే వారి యొక్క సర్టిఫికెట్ల తనిఖీ చేసి ఇంటర్వ్యూల ద్వారా దాదాపు 250 మందిని వివిధ కంపెనీలలో వారి ప్రతిభకు తగ్గట్లు ఎంపిక చేసినట్లు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరానికి గాను 2026- 27 సీకేఎం గవర్నమెంట్ కళాశాలలో ఎం ఎల్ టి (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), మరియు డెయిరీ ఒ పౌల్ట్రీ మేనేజ్మెంట్ వంటి జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు మా దగ్గర ప్రారంభం కానున్నాయని ఇలాంటి కోర్సుల వల్ల డిగ్రీ విద్యార్థులు త్వరగా ఆదాయ వనరులు ఉన్నటువంటి ఉద్యోగాలు వస్తాయన్నారు. ఇలాంటి కోర్సులలో రాబోయే సంవత్సరానికి డిగ్రీ దోస్త్ ద్వారా మా కళాశాలను ఎంచుకొని మీరు ఆయా రంగాలలో అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయపాల్ రెడ్డి, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ లైబ్రరీ అనిల్, డాక్టర్ కెప్టెన్ సతీష్, ఆయేషా, వెంకటేశ్వర్లు, ధనియా, హరిబాబు, సుమన్, రాజేష్, జ్ఞానేశ్వర్ తదితర టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది అలాగే కళాశాల ప్రస్తుత మరియు పూర్వ విద్యార్థులు,వివిద కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిపురం గ్రామంలో రైస్ మిల్లు యాజమాన్య నిర్లక్ష్యం

## - ప్రజల ప్రాణాలకు ముప్పు

**నమస్తే భారత్ :-మరిపెడ**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం.గిరిపురం ఒ రోడ్ నుండి పూసల తండా వైపు వెళ్లే రహదారి వైకుంఠదం వద్ద ఉన్న ఒక కొత్త రైస్ మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యం రోజురోజుకూ పెరుగుతూ గ్రామ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది.గ్రామం మీదుగా సింగిల్ ఫేజ్ విద్యుత్ లైన్‌ను.ప్రమాదకరంగా.తీసుకెళ్తుండటంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ లైన్‌ను వెంటనే పొలాల మార్గం ద్వారా మార్చాలని గ్రామ సర్పంచ్, గ్రామ అధ్యక్షులు, ఇతర నాయకులు పలుమార్లు సూచించినప్పటికీ మిల్లు యాజమాన్యం స్పందించకపోవడం గమనార్హం.ఈ సమస్యపై గ్రామ ప్రతినిధులు ఇప్పటికే ఎఈ , డి ఈ విద్యుత్ శాఖ అధికారులను కలిసి వివరించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికే గతంలో విద్యుత్ లైన్ తెగిపడడంతో గొర్రెలు మృతి.చెందిన.ఘటన.చోటుచేసుకున్నామిల్లు యాజమాన్యం



ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకపోవడం, బాధ్యత వహించకపోవడం విమర్శలకు దారితీసింది.ఇటీవల మళ్లీ అదే మార్గంలో డబుల్ లైన్ వేయడం వల్ల గడ్డి వాములు, పురిగుడిసెల మధ్యగా విద్యుత్ సరఫరా జరుగుతూ ప్రమాద పరిస్థితులు మరింత తీవ్రమయ్యాయి. దీంతో గ్రామ ప్రజలు ఎప్పటికప్పుడు భయాందోళనలకు.గురవుతున్నారు.మిల్లు యాజమాన్యం మాకు అనుమతులు ఉన్నాయి, మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ నిర్లక్ష్యంగా స్పందించడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల మరోసారి లైన్ తెగిపడి గొర్రెలు మృతి చెందడం స్థానికులను కలచివేసింది. ఇది కేవలం జంతువుల ప్రాణాలకు మాత్రమే కాకుండా భవిష్యత్తులో మనుషుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడే అవకాశముందని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.ఈ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే గ్రామ ప్రజలతో కలిసి భారీ స్థాయిలో ఆందోళన చేపడతామని గ్రామ నాయకులు హెచ్చరించారు.మిల్లు యాజమాన్యం వెంటనే స్పందించి, సురక్షిత మార్గంలో విద్యుత్ లైన్లను మార్చి ప్రజల ప్రాణాలను రక్షించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# మిఠాయి దుకాణాలపై జీహెచ్ఎంసీ కొరడా



**హైదరాబాద్:** గ్రేటర్‌లో మిఠాయి తయారీ కేంద్రాలు, విక్రయశాలలపై జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు కొరడా ఝుళిపించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న కల్తీరాయుళ్లపై ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ నిర్వహించింది. గ్రేటర్‌వ్యాప్తంగా చేపట్టిన ఈ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని 18 మిఠాయి కేంద్రాల్లో అధికారులు తనిఖీలు చేపట్టగా, నాణ్యత విషయంలో అనుమానం ఉన్న 38 రకాల మిఠాయి నమూనాలను సేకరించారు. వీటిని పరీక్షల నిమిత్తం నాచారం పారిశ్రామిక ప్రాంతంలోని స్టేట్ ఫుడ్ లేబొరేటరీకి పంపినట్లు అధికారులు పేర్కొన్నారు. కల్తీ జరిగినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

రోలెక్స్ కన్ఫెక్షనరీకి షోకాజ్ నోటీసు

కాటేదాన్‌లోని రోలెక్స్ కన్ఫెక్షనరీపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఆహార భద్రతా ప్రమాణాలు (లేబులింగ్, డిస్ప్లే) పాటించనందుకుగాను సుమారు 25 కిలోల మిఠాయిలను సీజ్ చేశారు. నిబంధనల ఉల్లంఘనపై సదరు సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెల్లడించారు. పలు దుకాణాలకు ఇంప్రూవ్‌మెంట్ నోటీసులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. నిర్ణీత గడువులోగా లోపాలను సరిదిద్దుకోకపోతే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు స్వచ్ఛమైన ఆహారం అందించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామని ఫుడ్ సేఫ్టీ వింగ్ అధికారులు వెల్లడించారు

# జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ నిర్మాణ పనులకు శ్రీకారం

**జూలూరుపాడు, మే 25 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని రైతుల దశాబ్దాల కల నెరవేరబోతోంది. మండల కేంద్రంలోని ఒంటి గుడిసె క్రాస్ రోడ్డు సమీపంలో ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల స్థలంలో శాశ్వత మార్కెట్ నిర్మాణ పనులు బుధవారం లాంఛనంగా ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ.3.03 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. నిర్మాణానికి సంబంధించి తొలుత భూమి చదును చేయడం, చెత్తాచెదారం తొలగింపు కార్యక్రమాలకు అధికారులు, నాయకులు కలిసి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నెల రోజుల్లోపు భూమి చదును చేసే ప్రక్రియను పూర్తి చేస్తామని, వచ్చే సీజన్ నాటికి మార్కెట్ భవన నిర్మాణాలు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.శాశ్వత మార్కెట్ యార్డ్ అందుబాటులోకి వస్తే చుట్టుపక్కల గ్రామాల రైతులకు పంట ఉత్పత్తుల విక్రయాల్లో ఎంతో మేలు జరుగుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెటింగ్ శాఖ కార్యదర్శి ఎం.ఏ.అలీం, డీఈ ఏలేష్, ఏన్కూర్



మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం, మార్కెట్ కార్యదర్శి అనూష, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు మంగీలాల్‌తో పాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గురువారం,
మార్చి 26, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



## నగరంలో ఒక్క ఇంటినైనా నిర్మించారా అసెంబ్లీలో కాంగ్రెస్‌ను నిలదీసిన తలసాని



హైదరాబాద్ : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 28 నెలలు గడుస్తున్నా హైదరాబాద్ నగరంలో ఒక ఇంటినైనా నిర్మించలేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కార్యక్రమంతో పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేర్చిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని అన్నారు. 2.31 లక్షల ఇండ్లను మంజూరు చేసి 1.62 లక్షల ఇండ్లను నిర్మించామని, జంటనగరాల పరిధిలో 65 వేల ఇండ్లను లాటరీ విధానంలో పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయించామని వెల్లడించారు. సనత్ నగర్ లోని ఐడీహెచ్ కాలనీలోనే మొట్టమొదట డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.
నాటి గవర్నర్ నరసింహన్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను చూసి గొప్పగా అభినందించారని గుర్తు చేశారు. జంట నగరాలలోని బస్తీలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానికంగా 70 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న అర్హులైన పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంపై విమర్శలు చేస్తున్న వారు తనతో వస్తే బీఆర్ఎస్ హయాంలో ఎంత గొప్పగా నిర్మించామో చూపిస్తామని సవాల్ విసిరారు.

## పని బీఆర్ఎస్‌ది.. పబ్లిసిటీ కాంగ్రెస్ ది : రెడ్కో మాజీ చైర్మన్ వై. సతీశ్‌రెడ్డి విమర్శ

హైదరాబాద్ :మంది బిడ్డలను మా బిడ్డలని చెప్పుకోవడం కాంగ్రెస్ సర్కారుకు అలవాటుగా మారిపో యిందని రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీశ్ రెడ్డి విమర్శించారు. అన్ని రంగాల్లో అదే పని చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో మొదలు పెట్టిన పనులను, పూర్తి చేసిన పనులను తమ ఖాతాలో వేసుకుని పబ్లిసిటీ చేసుకుంటోందని తెలిపారు. తాజాగా.. ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్ట్రిక్ వాహనాలు సబ్సిడీపై అందిస్తామంటూ మం గళవారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ కార్యక్రమం నిర్వహించి అధికారులతో కలిసి హడావుడి చేశారిన సతీశ్ రెడ్డి తెలిపారు. కానీ.. ప్రభుత్వ ఉద్యోగులకు సబ్సిడీపై ఎలక్ట్రిక్ వాహనాలు అందించాలనే స్కీంను తీసుకొచ్చిందే బీఆర్ఎస్ గవర్నమెంట్ అని గుర్తుచేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న ప్పుడే.. తెలంగాణ రెడ్కో ద్వారా ఈ పథకం అమలును ప్రారంభిం చామని తెలి పారు. ఆనాడు.. రెడ్కో సంస్థ చైర్మన్ గా అనేక ప్రభు త్వ శాఖలకు స్వయ ంగా లేఖలు రాశానని స్పష్టం చేశారు. తెలంగాణ పర్యాటకంఉద్యోగులు ఎలక్ట్రిక్ వెహికిల్స్ కొనుగోలు చేస్తే.. 10 నుంచి 20 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తామని వారికి తెలిపామని అన్నారు. ఉద్యోగులకు



అవగాహన కల్పించే ప్రయత్నం చేశామని తెలిపారు. అంతేకాదు.. టీఎస్ ఈవీ యాప్ తీసుకొచ్చి.. అందులో ఎలక్ట్రిక్ వాహ నాల వివరాలు కూడా పొందుపరిచామని చెప్పారు. ఉద్యోగులు యాప్ ఓపెన్ చేసి అం దులో వాహనాలను ఎంపిక చేసుకునే వెసు లుబాటు కూడా కల్పించామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు సామాజిక బాధ్యతగా కాలుష్య నియంత్రణలో కలిసి రావాలని పిలు పునిచ్చామన్నారు. అయితే.. ఆనాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మేం చేసిన పనికి ఇప్పుడు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రచారం చేసుకు ంటు న్నారని విమర్శించారు. ఈ స్కీం ఇప్పుడే కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకొచ్చి నట్టుగా.. మొబైల్ అప్లికేషన్ కూడా తామే తెచ్చామన్నట్టుగా పబ్లిసిటీ చేసుకు ంటు న్నారని మండిపడ్డారు.

# ఇంధన కొరత వేళ.. తెలంగాణ ఆర్టీసీ సంచలన నిర్ణయం

హైదరాబాద్ :ఇంధన కొరత భయాల నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ సంచలన నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ పరిధిలోని మెట్రో ఏసీ, మెట్రో డీలక్స్ బస్సుల్లో ఛార్జీలపై 30 శాతం రాయితీని ప్రకటించింది. ఈ మేరకు పెట్రోల్, డీజిల్ కష్టాలు పడొద్దని వాహనదారులకు ఆర్టీసీ ఎండీ విజ్ఞప్తి చేశారు. పెట్రోల్ బంకుల వద్ద వాహనదారుల క్యూ లైన్లను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం అవుతోంది. వ్యక్తిగత వాహనాల కోసం పెట్రోల్ బంకుల వద్ద వేచి ఉండకుండా ప్రజా రవాణాను వినియోగించుకోవాలని ఎండీ నాగిరెడ్డి సూచనలు చేశారు. ఈ నిర్ణయం వల్ల ఇంధనం ఆదా అవ్వడమే కాకుండా.. కాలుష్యం తగ్గుతుందని, అలాగే సౌకర్యవంతమైన ప్రయాణం దక్కుతుందన్నారు.
ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ గుడ్ న్యూస్ తెలిపింది. హైదరాబాద్ లోని మెట్రో ఏసీ, మెట్రో డీలక్స్ బస్సుల్లో 30 శాతం రాయితీని ప్రకటించింది. ప్రస్తుతం ఇంధన పరిస్థితి నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజలు ప్రశాంతంగా ఉండాలి.. ప్రయాణాలకు ప్రభుత్వ బస్సులను ఎంచుకోవాలని కోరారు. మనందరం కలిసి ఈ పరిస్థితి నుంచి బయటపడొచ్చని స్పష్టం చేశారు. బంకుల్లో అనవసర రద్దీ సృష్టించొద్దని సూచనలు చేశారు. ఇక హైదరాబాద్ నగరంలో ఇంధన కొరత ఉందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. నగరంలో దాదాపు 60 రోజులకు సరిపడా పెట్రోల్, డీజిల్ నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి



భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆయిల్ కంపెనీలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని.. నగర వ్యాప్తంగా సరఫరా నిరాటంకంగా కొనసాగుతోందని తెలిపారు. ప్రజలు ఒక్కసారిగా పెట్రోల్ బంకులకు వచ్చి వాహనాలకు ఫుల్ ట్యాంకులు చేయించుకోవడం వల్ల అకస్మాత్తుగా డిమాండ్ పెరిగి, కొన్ని చోట్ల తాత్కాలికంగా నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయని.. దీనిని కొరతగా భావించొద్దని కోరారు.
ఇక నిబంధనలకు విరుద్ధంగా బాటిళ్లు, డబ్బాల్లో లూజ్ పెట్రోల్ లేదా డీజిల్ విక్రయిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు వ్యాప్తి చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురిచేసే వారిపై నిఘా ఉంచామని, అటువంటి వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. కమిషనరేట్ పరిధిలోని 240 పెట్రోల్ బంకుల్లో పరిస్థితిని సివిల్ సప్లై, రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

## తెలంగాణలో ఇంధన కొరత అవాస్తవం : పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్



హైదరాబాద్ : తెలంగాణలో ఇంధన కొరత ఉందని తప్పుడు వార్తలు నమ్మొద్దని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పష్టం చేశారు. అవాస్తవ ప్రచారాల వల్ల ప్రజలు అనవసరంగా బంకుల వద్ద క్యూ కడుతున్నారని వెల్లడించారు. ప్రస్తుతం హెచ్‌పీసీఎల్ ఐఓసీఎల్ బీపీసీఎల్ వంటి కంపెనీల వద్ద తగినంత నిల్వలు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వార్తలుసరఫరా గొలుసు ఎక్కడా ఆగలేదని, భయం వల్ల ప్రజలు ఒక్కసారిగా కొనుగోలు చేయడం వల్ల సాధారణం కంటే 2.5 నుంచి 3 రెట్లు విక్రయాలు పెరిగాయని వివరించారు. దీనివల్ల కొన్ని బంకుల్లో తాత్కాలికంగా స్టాక్ అయిపోవచ్చు. కానీ అది కొరత కాదని, పెట్రోల్ లేదా డీజిల్‌ను డబ్బాల్లో, క్యాన్లలో నింపి నిల్వ చేయడం పీఈఎస్‌వో నిబంధనలకు విరుద్ధమని అన్నారు. ఇటువంటి చర్యలు చాలా ప్రమాదకరమని, అగ్ని ప్రమాదాలకు దారి తీయవచ్చని పేర్కొన్నారు. ప్రజలు తమకు అవసరమైనంత మేరకే ఇంధనాన్ని కొనుగోలు చేయాలని, అనవసరంగా నిల్వ చేయవద్దని అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

## సపోటా పండులో విషం పెట్టి రెండేళ్ళ కూతుర్ని చంపేసిన తండ్రి..

యాదాద్రి భువనగిరి:యాదాద్రి భువనగిరి జిల్లాలో సభ్య సమాజం సిగ్గుపడే సంఘటన చోటు చేసుకుంది. అది రక్త సంబంధానికి అర్థం లేకుండా చేసింది. వైవాహిక కలహాలతో ఒక తండ్రి తన రెండేళ్ల కుమార్తె మేఘనకు విషం కలిపిన సపోటా పండు తినిపించి ప్రాణాలు తీసిన ఘటన ప్రతి ఒక్కరిని షాక్ కు గురి చేస్తుంది. యాదాద్రి జిల్లాలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. చిన్నారి పాలిట మరణశాసనం రాసిన తండ్రిరెండేళ్ల అమాయకపు బిడ్డ ఎంతో ప్రేమతో తన తండ్రి దగ్గరకు వచ్చి తండ్రి ఇచ్చిన పండులో విషం ఉందని తెలియక దానిని ఇష్టంగా తినేసింది. ఆ పండులో తండ్రి విషం పెట్టాడని తెలియని చిన్నారి ప్రాణం విలవిలలాడి అనంత వాయువుల్లో కలిసి పోయింది. కంటికి రెప్పలా కాపాడవలసిన తండ్రి ఆ చిన్నారి పాలిట మరణ శాసనం రాసిన ఘటన స్థానికంగా ప్రతి ఒక్కరిని కంట తడి పెట్టిస్తుంది. పోలీసుల, స్థానికుల వివరాల ప్రకారం.. సంస్థాన్‌నారాయణపురం మండలం లచ్చమ్మగూడెంకు చెందిన వరికుప్పల రవికి మూడేళ్ల క్రితం రంగారెడ్డి జిల్లా మాడ్గుల స్వాతితో వివాహమైంది. వీరికి రెండేళ్ల మేఘన, తొమ్మిది నెలల మయూరి సంతానం. పెళ్లి




తర్వాత కొన్నాళ్లు బాగానే ఉన్నా, దంపతుల మధ్య గొడవలు మొదలయ్యాయి. భర్త తీరుతో విసిగిపోయిన స్వాతి చిన్న కూతురు మయూరిని తీసుకొని మూడు నెలల క్రితం పుట్టింటికి వెళ్ళింది. బిడ్డను ఇవ్వకపోవటంతో భర్తపై భార్య ఫిర్యాదుమేఘన మాత్రం రవి వద్ద ఉంటోంది. తన పెద్ద కూతురుని కూడా తన వద్దకు పంపించాలని స్వాతి పదేపదే రవిని అడుగుతోంది. పెద్దల ద్వారా మాట్లాడడానికి ప్రయత్నించినా రవి నిరాకరిస్తూ వస్తుండడంతో స్వాతి మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ లో రవి పైన ఫిర్యాదు చేసింది. అక్కడ పోలీసులు నారాయణపురం పోలీసులకు సమాచారం ఇవ్వగా, స్థానిక పోలీసులు రవిని పిలిపించి మాట్లా డా రు. పెద్ద మనుషుల సమక్షంలో మార్చి 23వ తేదీ పంచాయితీ జరగాల్సి నిర్ణయించుకున్నాడు.

## తెలుగు రాష్ట్రాల్లో ఉగ్ర లింకులు.. హైదరాబాద్‌లో యువతి అరెస్టు



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో ఉగ్ర లింకులు కలకలం రేపుతున్నాయి. ఇప్పటికే విజయవాడలో ముగ్గురు యువకులను అరెస్టు చేయగా.. తాజాగా వారిని ఉగ్రవాదం వైపు ప్రోత్సహించిన హైదరాబాద్‌కు చెందిన యువతిని కూడా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ చంచల్‌గూడకు చెందిన సయిదా బేగంను కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం విచారణ నిమిత్తం ఆమెను విజయవాడకు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విదేశీ హ్యాండ్లర్ అల్ హకీమ్ షుకూర్ సూచనలతో సయిదా బేగం పనిచేస్తుంది. ఈ క్రమంలోనే విజయవాడకు చెందని సోహైల్ బెగ్, షరీఫ్, దానిష్ యువకులను తీవ్రవాద సంస్థల వైపు మళ్లించడంలో ఆమె కీలక పాత్ర పోషించిందని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి హైదరాబాద్ మల్లేపల్లి ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది.

## ఎల్బీ నగర్ హయత్ నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్



హైదరాబాద్ :హైదరాబాద్ నగర అభివృద్ధి పైన, హైదరాబాద్లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడం పైన తెలంగాణ ప్రభుత్వం విపరీతంగా కృషి చేస్తుంది. హైదరాబాద్లో ట్రాఫిక్ రద్దీ ప్రాంతమైన ఎల్బీనగర్ హయత్ నగర్ మధ్య 941 కోట్ల రూపాయలతో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ను నిర్మిస్తామని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. నగరంలోని 12 లక్షల మంది ప్రజలకు ఈ ప్రాజెక్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. 70 కాలనీలలో డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ అదుపుతప్పిన ట్రాఫిక్ సమస్యల పరిష్కారంతో పాటు, నగరంలో ఉన్నటువంటి 70 కాలనీలలో ప్రజలు దీని వల్ల లబ్ది పొందుతారన్నారు. శాసనసభ వేదికగా మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎల్బీనగర్ నుంచి హయత్నగర్ వరకు 5.50 కిలోమీటర్ల మేర సాగే ఈ కారిడార్ నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వం 741 కోట్ల రూపాయలను సమకూరుస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తనవంతుగా 200 కోట్లు సమకూరుస్తున్నట్టు తెలిపారు. ఈనెల 17వ తేదీన ప్రపోజల్స్ పంపించామని, కేంద్రం ఆమోదం తెలిపిందని వెల్లడించారు. రానున్న ఆరు నెలల్లో టెండర్లు నిర్వహించి పనులు చేపడ తామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మన్ననూర్ నుంచి శ్రీశైలం వరకు 7600 కోట్ల రూపాయలతో ఎలివేటెడ్ పేర్కొన్నారు.

## భాగ్యనగరాన్ని అకాల వర్షం అతలాకుతలం చేస్తోంది



హైదరాబాద్ :భాగ్యనగరాన్ని అకాల వర్షం అతలాకుతలం చేస్తోంది. మంగళవారం సాయంత్రం కురిసిన వాన బీభత్సం నుంచి తేరుకోకముందే, బుధవారం సాయంత్రం మళ్లీ వరుణుడు ప్రతాపం చూపాడు. ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే వేళ ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురవడంతో నగరవాసులు భయాందోళనకు గురయ్యారు. ముఖ్యంగా వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో వడగళ్ల వాన కురవడంతో వాహనదారులు ఎక్కడికక్కడ నిలిచిపోయారు. నగరంలోని తూర్పు ప్రాంతాలైన హయత్‌నగర్, వనస్థలిపురంలలో వడగళ్లు కురుస్తుండగా.. రాబోయే 45 నిమిషాల్లో బి.ఎన్.రెడ్డి నగర్, ఇబ్రహీంపట్నం వైపు ఇవి విస్తరించే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఘటకేసర్ నుంచి హయత్‌నగర్, యాచారం, కడ్తాల్, ఆమనగల్ వరకు రాబోయే 2 గంటల పాటు తీవ్రమైన ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా వికారాబాద్, చెవెళ్ల, మోయిరాబాద్, షాద్‌నగర్, నారాయణపేట, మెదక్, నాగర్ కర్నూల్, మంచిర్యాల ప్రాంతాల్లోనూ రాబోయే రెండు గంటల పాటు తీవ్రమైన ఉరుములతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. కామారెడ్డి, మేడ్చల్, నల్గొండ, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. నగరంలో నమోదైన వర్షపాతం (మంగళవారం)మంగళవారం కురిసిన వర్షం నగరంలోని దాదాపు 30 ప్రాంతాల్లో ప్రభావం చూపింది. అత్యధికంగా నమోదైన వర్షపాత వివరాలు ఇలా ఉన్నాయి:వరుసగా రెండో రోజు కూడా భారీ వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పలు ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగిపొర్లడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.
జీహెచ్ఎంసీ మాన్‌సూన్ టీమ్స్ రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపడుతున్నాయి.

## డ్రైనేజ్ మునిసిపల్ కార్మికుల భద్రత -- సమాజపు అద్దం, మన బాధ్యత

మధుబాబు చికిలే
జాతీయ డైరెక్టర్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

పరిచయం
ప్రతి రోజు ఉదయం మన జీవితం సవ్యంగా ప్రారంభమవ్వడానికి కారణం -- మునిసిపల్, డ్రైనేజ్ కార్మికులు. వారు కనిపించరు... కానీ వారి సేవ లేకుండా ఒక రోజు కూడా సాగదు. అయినప్పటికీ, వారి జీవితం ప్రమాదాలతో నిండినది, సమాజం వారిని విస్మరిస్తోంది.
వాస్తవం ఏమిటంటే -- భారతదేశంలో డ్రైనేజ్ పనుల్లో మరణించిన వారిలో 90% కంటే ఎక్కువ మందికి సరైన రక్షణ పరికరాలు కూడా లేవు ?. ఇది మన వ్యవస్థ వైఫల్యానికి ప్రతీక.
డ్రైనేజ్ కార్మికులు ఎదుర్కొనే ప్రమాదాలు
విషపూరిత వాయువులు (హైడ్రోజెన్ సల్ఫేడ్ , మిథనే , క్యాబోన్ మోనోక్సైడె )
ఆక్సిజన్ కొరత వల్ల శ్వాస ఆడక మరణాలు
చర్మ వ్యాధులు, శ్వాస సంబంధ వ్యాధులు
ప్రమాదకర గాయాలు, ఆకస్మిక మరణాలు
మానసిక ఒత్తిడి, సామాజిక వివక్ష
అవసరమైన భద్రతా చర్యలు
చట్టపరంగా నిర్దేశించిన ముఖ్య జాగ్రత్తలు:
గ్యాస్ టెస్టింగ్ చేసి మాత్రమే మాన్హోల్ లోకి దిగాలి
కనీసం 3 మంది టీమ్ (ఒక సూపర్వైజర్ తప్పనిసరి) ఉండాలి
పూర్తి శరీర రక్షణ పరికరాలు
ఆక్సిజన్ సపోర్ట్ ఒ గ్యాస్ డిటెక్టర్లు
సేఫ్టీ హార్నెస్, హెల్మెట్, గ్లవ్స్
మాన్హోల్ దగ్గర బారికేడింగ్, ట్రాఫిక్ కంట్రోల్
రోజువారీ ఆరోగ్య పరీక్షలు, వ్యాక్సినేషన్
అత్యవసర పరిస్థితులకు రిస్క్యూ పరికరాలు
ఈ నియమాలు స్పష్టంగా చట్టంలో ఉన్నాయి ?.
సంబంధిత చట్టాలు ఒ హక్కులు
1. మనవల్ స్కావేంగింగ్ నిషేధ చట్టాలు
ఎంప్లాయిమెంట్ అఫ్ మాన్వల్ స్కావెంగర్స్ యాక్ట్ , 1993
ప్రోహిబిషన్ అఫ్ ఎంప్లాయిమెంట్ ఎస్ మనవల్ స్కావెంగర్స్ అండ్ రెహబిలిటేషన్ యాక్ట్ , 2013
ఈ చట్టాలు మానవ మలాన్ని చేతులతో తొలగించడం పూర్తిగా నిషేధించాయి ?.
2. భారత రాజ్యాంగ హక్కులు
ఆర్టికల్ 21 -- జీవించే హక్కు (రైట్ టు లైఫ్ విత్ డిగ్నిటీ )
ఆర్టికల్ 23 -- బలవంతపు పనుల నిషేధం
ఆర్టికల్ 42 -- సురక్షిత పని పరిస్థితులు
3. ఇతర చట్టాలు
ఫ్యాక్టరీస్ చట్టం , 1948
ఒక్యూపాషనల్ సేఫ్టీ , హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ , 2020
SC/ST అట్రోసిటీస్ యాక్ట్ (కుల వివక్ష నివారణకు)లిలి బాధ్యత వహించే అధికారులు
సమర్థవంతమైన అమలు కోసం బాధ్యత ఎవరిది?
మునిసిపల్ కార్పొరేషన్స్
పంచాయతీ రాజ్ సంస్థలు
కాంట్రాక్టర్లు రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక శాఖ
నేషనల్ కమిషన్ ఫర్ సఫాయి కర్మచారీస్
చట్ట అమలు జరగకపోతే -- వీరందరూ బాధ్యత వహించాలి.
సామాజిక వాస్తవం -- కుల వ్యవస్థ ప్రభావం
ఈ రంగంలో పనిచేసే వారిలో ఎక్కువమంది సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందినవారు.
ఇది కేవలం ఉద్యోగ సమస్య కాదు -- ఇది సామాజిక న్యాయం, మానవ హక్కుల సమస్య ?.
మనం చేయవలసినవి
ప్రభుత్వం: పూర్తిగా మెకానైజేషన్
కఠిన చట్ట అమలు
మరణించిన కుటుంబాలకు తక్షణ పరిహారం
స్కిల్ డెవలప్మెంట్ ఒ ప్రత్యామ్నాయ ఉపాధి
సమాజం:కుల వివక్షను నిర్మూలించాలి
వారి పనిని గౌరవించాలి
ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే ఫిర్యాదు చేయాలి
సంస్థలు ఒ ఎన్జీఓలు:
ఆరోగ్య శిబిరాలు బీమా, విద్య సహాయం
లీగల్ సపోర్ట్
మేల్కొలుపు సందేశం
వాళ్లు డ్రైనేజ్ లోకి దిగే ప్రతి సారి... అది వారి పని కాదు -- అది వారి ప్రాణాలకు పరీక్ష. మన నగరాలను శుభ్రంగా ఉంచే వారు -- వారి జీవితం ఎందుకు మురికిలో మగ్గాలి?
వాళ్లు లేకపోతే... మన జీవితం ఒక్కరోజు కూడా సాగదు. కాబట్టి,
వారి భద్రత = మన బాధ్యత
వారి గౌరవం = మన సమాజ ప్రతిబింబం
ముగింపు మునిసిపల్ డ్రైనేజ్ కార్మికుల జీవితం రక్షించటం అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత కాదు...
అది మన అందరి బాధ్యత.
“వాళ్లను కాపాడితేనే -- దేశ భవిష్యత్తు కాపాడినట్లే.”



# నల్లగా ఉన్నందుకు నన్ను కాలియా అని అవమానించారు : మాజీ క్రికెటర్

భారత క్రికెట్ ఒకప్పుడు అత్యంత ప్రతిభావంతులైన ఆటగాళ్లలో ఒకరిగా పేరుగాంచిన లెగ్ స్పిన్నర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్ . తన కెరీర్‌ను ప్రభావితం చేసిన కొన్ని చేదు అనుభవాలను పంచుకున్నారు. తనపై జరిగిన వర్ణ వివక్ష, జాత్యహంకార వ్యాఖ్యలు తనను మానసికంగా ఎంతగా కుంగదీశాయో తాజాగా తెలియజేశారు. ఓ జాతీయ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ సంచలన విషయాలను వెల్లడించారు.తనకు పద్నాలుగేళ్ల వయసులో ఎదురైన ఓ సంఘటనను శివరామకృష్ణన్ గుర్తుచేసుకున్నాడు. చెపాక్ స్టేడియంలో టీమిండియాకు నెట్ బౌలర్‌గా వెళ్లినప్పుడు.. స్కూల్ యూనిఫాంలో ఉన్న తనను ఓ సీనియర్ భారత బ్యాటర్ గదిలోకి పిలిచారని శివరామకృష్ణన్ తెలిపారు. గ్రౌండ్ సిబ్బందిలో ఒకడిగా భావించి, తన బూట్లు శుభ్రం చేయమని ఆ ఆటగాడు ఆదేశించాడని చెప్పారు. ఆ మాటకు నిశ్చేష్టుడైన తాను.. 'అది నా పని కాదు, మీ పని మీరు చూసుకోండి' అని బదులిచ్చినట్లు తెలిపాడు. అప్పుడు జాతి వివక్ష అంటే ఏమిటో తెలియకపోయినా ఆ ఆటగాడి ప్రవర్తన తనను తీవ్రంగా బాధించిందని ఎల్ శివరామకృష్ణన్ అన్నారు. ఇలాంటి అవమానాలు తన కెరీర్‌లో చాలాసార్లు ఎదురయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తమిళనాడు జట్టులో ఆడుతున్నప్పుడు కొందరు ప్రముఖ ఆటగాళ్లు తనను 'కరుపా (నల్లటి వాడు)' అని



పిలిచేవారని చెప్పాడు. ముంబై, చండీగఢ్, జలంధర్ వంటి నగరాల్లో బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు, ప్రేక్షకులు 'కాలియా, తేరా క్యా హోగా (నల్లోడా, నీ గతేంటి)' అంటూ ఎగతాళి చేసేవారని గుర్తుచేసుకున్నాడు.తన 17వ పుట్టినరోజున జరిగిన మరో ఘటన తనకు కన్నీళ్లు తెప్పించిందని శివరామకృష్ణన్ తెలిపారు. ఆ రోజు తన కోసం తెచ్చిన చాక్లెట్ కేక్‌ను చూపిస్తూ ఓ సీనియర్ ఆటగాడు.. 'హే సన్నీ.. నువ్వు సరైన రంగుకేకే ఆర్డర్ చేశావ్. ఇంత నల్లటి అబ్బాయికి ఇలాంటి డార్క్ చాక్లెట్ కేకే కరెక్ట్' అని ఎగతాళిగా అన్నాడనిగుర్తుచేశారు. ఆ మాటలతో తాను ఏడుస్తూ కేక్ కట్ చేయడానికి నిరాకరించానని, అప్పుడు దిగ్గజ ఆటగాడు సునీల్ గవాస్కర్ తనను ఓదార్చడంతో కన్నీళ్లతోనే కేక్ కట్ చేశానని ఆనాటి బాధను పంచుకున్నాడు.ఈ ఘటనలన్నీ తన మనసుపై చెరగని ముద్ర వేశాయని శివరామకృష్ణన్ అన్నారు.

# షేన్ వార్న్ ముందుచూపు.. రాజస్థాన్ రాయల్స్ అమ్మకంతో అతని ఫ్యామిలీకి 450 కోట్లు

**ముంబై :** ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ జట్టును .. అమెరికాకు చెందిన కల్ సోమానీ సుమారు 15,290 కోట్లకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. ఫ్రాంచైజీలోని వంద శాతం వాటాను సోమానీ సొంతం చేసుకు న్నారు. అయితే రాజస్థాన్ రాయల్స్‌కు తొలి సీజన్‌లో ఆస్ట్రేలియా స్పిన్ లెజండ్ షేన్ వార్న్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టాడు. ఆర్ఆర్‌తో డీల్ కుదుర్చుకున్న సమయంలో ఆ ఫ్రాంచైజీలో కొంత వాటా కూడా తీసుకున్నారు. 2008 సీజన్‌లో షేన్ వార్న్ ప్రదర్శించిన ముందు చూపు.. ఇప్పుడు ఆయన కుటుంబసభ్యులకు వరాల జల్లు కురిపించనున్నది.దాదాపు రెండు దశాబ్ధాల తర్వాత వార్న్ ఫ్యామిలీకి బంపర్ రివార్డు అందనున్నది. రాజస్థాన్ జట్టుతో షేన్ వార్న్ డీల్ చేసుకున్న సమయంలో.. ఆ ఫ్రాంచైజీలో ప్రతి ఏడాది 0.75 శాతం వాటా ఓనర్‌షిప్ కూడా కుదుర్చుకున్నాడు. ఆడిన ప్రతి సంవత్సరం ఆ వాటా రావాలన్నారు. నాలుగేళ్ల పాటు



వార్న్ ఆ జట్టు తరపున ఆడాడు. ఈ లోగా ఆ వాటా 3 శాతానికి పెరిగింది. అయితే ప్రస్తుతం ఆ ఫ్రాంచైజీని సోమానీ సుమారు 1.63 బిలియన్ల డాలర్లకు సొంతం చేసుకోవడం వల్ల అతని వాటా కింద సుమారు 460 కోట్లు దక్కే అవకాశాలు ఉన్నాయి.ఐపీఎల్ 2026 ఎడిషన్ ముగిసిన తర్వాత షేన్ వార్న్ ఫ్యామిలీ ఆ వాటాను అమ్ముకునేందుకు అర్హత ఉంటుంది. ఆ సేల్ ద్వారా వచ్చే డబ్బు వార్న్ ఫ్యామిలీకి దక్కుతుంది.

# ఐపీఎల్ 2026: ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్‌కు సూపర్ న్యూస్



ఇటీవల ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో అతనికి గాయమైందేమోనని అభిమానులు ఆందోళన చెందారు. ఐపీఎల్ 2026 మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుండటంతో బుమ్రాకు సంబంధించిన ఈ విషయం ముంబై ఫ్యాన్స్‌ను కంగారు పెట్టింది. అయితే తాజాగా వారికి అదిరిపోయే న్యూస్ ఒకటి బయటకు వచ్చింది.జస్ప్రీత్ బుమ్రా ఎలాంటి గాయం లేదని, కేవలం ఫిట్‌నెస్ చెక్ కోసమే సీఓఈ వెళ్లాడని కన్ఫర్మ్ అయ్యింది. దీంతో ముంబై అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం బుమ్రా పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నాడని, తొలి మ్యాచ్ నుంచే అందుబాటులో ఉంటాడని క్రీడా వర్గాలు చెబుతున్నాయి. ఈ సీజన్ మార్చి 28 నుంచి ప్రారంభం కానుండగా.. ముంబై ఇండియన్స్ తమ తొలి మ్యాచ్‌ను మార్చి 29న ఆడనుంది. వాంఖడేలో జరిగే మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో ముంబై తలపడనుంది.ఐపీఎల్2025 ఎడిషన్‌లో బుమ్రా తొలి నాలుగు మ్యాచ్‌లకు అందుబాటులో లేకపోవడం ముంబై ఇండియన్స్‌పై చాలా ప్రభావం పడింది. బుమ్రా రాకతో ముంబై జట్టు తిరిగి గాడిలో పడి క్వాలిఫయర్-2 వరకు చేరింది. గత సీజన్‌లో బుమ్రా 12 మ్యాచ్‌ల్లో 18 వికెట్లు తీశాడు. ప్రస్తుతం బుమ్రా టీమిండియా తరఫున టీ20 ప్రపంచ కప్2026లోనూజోరుమీదున్నాడు.

# ఆర్సీబీకి ఉత్తి పుణ్యానికి రూ. 16,706 కోట్లు

డిఫెండింగ్ ఛాంపియన్, ఐపీఎల్ లో అత్యంత కీలక ఫ్రాంచైజీలలో ఒకటైన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఎట్టకేలకు చేతులు మారింది. కొత్త యాజమాన్యం చేతికి వచ్చింది. ఆదిత్య బిర్లా గ్రూప్ సారథ్యాన్ని వహిస్తోన్న కన్సార్టియం దీన్ని కొనుగోలు చేసింది. బిర్లాతో పాటు ఈ కన్సార్టియంలో టైమ్స్ ఆఫ్ ఇండియా, బోల్ట్ వెంచర్స్, బ్లాక్‌స్టోన్ సంస్థలు ఉన్నాయి. మొత్తం 1.78 బిలియన్ డాలర్లు పెట్టి ఈ జట్టును కొనుగోలు చేశాయి. భారత కరెన్సీతో పోల్చితే దీని విలువ సుమారు 16,706 కోట్ల రూపాయలు. అంతకుముందే అమెరికన్ వ్యాపారవేత్త కాల్ సోమానీ రాజస్థాన్ రాయల్స్‌ను దాదాపు 13,600 కోట్లకు దక్కించుకున్నారు. దీంతో ఒకే రోజు ఐపీఎల్‌లోని రెండు ప్రధాన జట్ల యాజమాన్యం మారడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ రెండు డీల్స్ భారత క్రికెట్‌పై విస్తృతంగా ప్రభావం చూపనున్నాయి. ఈ ఒప్పందం వైన్, స్పిరిట్స్ దిగ్గజమైన డియాజియో అనుబంధ సంస్థ అయిన యునైటెడ్ స్పిరిట్స్ లిమిటెడ్‌తో ముగిసింది.ఇందులో ఆర్సీబీ 100 శాతం వాటాలు బదిలీ అవుతాయి. ఐపీఎల్ పురుషులు, మహిళల ప్రీమియర్ లీగ్ (ఫ్రూా) జట్టుకు సంబంధించిన పూర్తి యాజమాన్య హక్కులు ఇప్పుడు కొత్త కన్సార్టియాని బదిలీ అయ్యాయి. దీనికి ఆదిత్య బిర్లా గ్రూప్ కు చెందిన ఆర్యమాన్ విక్రమ్ బిర్లా ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. టైమ్స్ గ్రూప్ నుండి సత్యన్ గజ్వాని వైస్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తారు. ఈ కన్సార్టియంలో బోల్ట్ వెంచర్స్ ప్రతినిధిగా డేవిడ్ బ్లిట్జర్, బ్లాక్‌స్టోన్ తరఫున వైరల్ పటేల్ కూడా కీలక సభ్యులుగా ఉంటారు.ప్రస్తుతానికి, ఈ డీల్ కొన్ని నిర్దుష్ట షరతులకు లోబడి ఉంటుంది. బీసీసీఐ, కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియాతో పాటు ఇతర నియంత్రణ సంస్థల నుండి దీనికి సంబంధించిన తుది ఆమోదాలు ఇంకా పొందాల్సి ఉంది. ఈ అనుమతులు వచ్చాకే



ఒప్పందం పూర్తిగా అమలులోకి వస్తుంది. దీనిపై ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార్ మంగళం బిర్లా స్పందించారు. ఐపీఎల్ గత 20 ఏళ్లలో క్రికెట్ స్వరూపాన్ని మార్చివేసిందని గుర్తుచేశారు.
ఆర్సీబీ వంటి ఓ ఐకానిక్ జట్టును కొనుగోలు చేయడం ఓ గొప్ప గౌరవంగా అభివర్ణించారు. టైమ్స్ గ్రూప్‌కు చెందిన సత్యన్ గజ్వాని ఈ సందర్భంగా మాట్లాడారు. ఐపీఎల్‌లో అత్యంత పాపులర్ బ్రాండ్‌లలో ఆర్సీబీ ఒకటిగా నిలిచిందని, దీన్ని గ్లోబల్ స్పోర్ట్స్ బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే వ్యాఖ్యానించారు.

# షేక్ చేస్తుంది 45 ఏళ్ల తర్వాత కమ్ముకున్న చీకట్లు

పసిడి, వెండి ప్రేమికులకు.. ఇన్వెస్టర్లకు 2026 మార్చి నెల ఒక చేదు జ్ఞాపకంగా మిగిలిపోనుంది. దశాబ్దాలుగా 'సురక్షిత పెట్టుబడి'గా భావించే బంగారం, వెండి ధరలు మార్కెట్ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా చారిత్రక పతనాన్ని చవిచూశాయి. సరిగ్గా 45 ఏళ్ల క్రితం, అంటే 1980 మార్చి తర్వాత ఈ స్థాయిలో ధరలు కుప్పకూలడం ఇదే మొదటిసారి. కేవలం 30 రోజుల వ్యవధిలోనే బంగారం ధర 20 శాతానికి పైగా, వెండి ధర ఏకంగా 33 శాతం పడిపోవడంతో బులియన్ మార్కెట్ అధికారికంగా 'బేర్ మార్కెట్' లోకి ప్రవేశించింది. 2026 ఏడాది ఆరంభం నుండి ఇన్వెస్టర్లు గడించిన లాభాలన్నీ ఈ ఒక్క నెల దెబ్బకు తుడిచిపెట్టుకుపోయాయి. సాధారణంగా అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం ఉంటే బంగారం ధరలు ఆకాశాన్ని తాకుతాయి. కానీ, ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు మార్కెట్‌పై భిన్నమైన ప్రభావాన్ని చూపాయి. యుద్ధం కారణంగా చమురు ధరలు పెరగడంతో ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం మళ్ళీ పడగ విప్పింది.
ఈ ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేసేందుకు అమెరికా ఫెడరల్ రిజర్వ్ వంటి కేంద్ర బ్యాంకులు వడ్డీ



రేట్లను దీర్ఘకాలం పాటు అధికంగానే ఉంచే అవకాశం ఉందన్న సంకేతాలు వెలువడ్డాయి. వడ్డీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పుడు, ఇన్వెస్టర్లు వడ్డీ లేని బంగారం కంటే బాండ్లు లేదా ఇతర వడ్డీ ఇచ్చే మార్గాల వైపు మొగ్గు చూపడమే ఈ భారీ పతనానికి ప్రధాన కారణం.
అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్ సూచీ 93.50 పైన బలంగా కొనసాగుతుండటం బంగారంపై అదనపు భారాన్ని పెంచింది. గ్లోబల్ మార్కెట్‌లో బంగారం వెండి ధరలు డాలర్లలోనే నిర్ణయించబడుతుంది కాబట్టి, డాలర్ విలువ పెరిగినప్పుడు ఇతర కరెన్సీలు కలిగిన దేశాలకు బంగారం కొనడం భారంగా మారుతుంది. దీనివల్ల డిమాండ్ తగ్గి ధరలు పడిపోతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ ఒక దశలో ఔన్సుకు 4,300 డాల్ల స్థాయికి పడిపోవడం చేస్తోంది.

# బయటపడిన కోటక్ బ్యాంక్ మోసం.. మీ బ్యాంక్ డిపాజిట్లు ఎంత సురక్షితం..

హర్యానాలోని కోటక్ మహీంద్రా బ్యాంక్ పంచకుల శాఖలో బయటపడిన ఫిక్స్‌డ్ డిపాజిట్ల మోసం సంచలనంగా మారింది. పంచకుల మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయంలో కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో సుమారు 160 కోట్ల రూపాయల గోల్‌మాల్ జరిగినట్టు వెలుగులోకి రావడం సంచ లనంగా మారింది. నకిలీ ఫిక్స్‌డ్ డిపాజిట్ రసీదులు సృష్టించడం, మున్సిపల్ కార్పొరేషన్ ఖాతా నుంచి నిధులను మళ్లించడం వంటి ఆరోపణలకు సంబంధించి విచారణ జరుగుతోంది కొద్ది రోజుల క్రితం ఐడీఎఫ్‌సీ బ్యా ంక్‌లో కూడా ప్రభుత్వా ఖాతాల్లోని సొమ్ము




మాయమైనట్టు బయటపడింది. ఈ నేపథ్యంలో ఫిక్స్‌డ్ డిపాజట్లు ఎంత వరకు సురక్షితం అనే ప్రశ్న తలెత్తుతోంది. సాధారణ ప్రజలు ఎంతో మంది ఫిక్స్‌డ్ డిపాజిట్లను సురక్షితంగా భావిస్తారు. ఎఫ్‌డీలలో పెట్టుబడులు పెడతారు.

# యుద్ధం ముగింపుపై ఆశలు.. భారీ లాభాల్లో దేశీయ సూచీలు..



ఇరాన్ యుద్ధం ముగింపు దిశగా అడుగులు పడుతున్నట్టు వస్తున్న వార్తలు స్టాక్ మార్కెట్లలో జోష్ నింపాయి. వరుసగా రెండో రోజు కూడా సూచీలు లాభాలు ఆర్జించాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర వంద డాలర్ల దిగువకు వచ్చింది. అమెరికా-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ జరిగే సూచనలు కనిపిస్తున్నాయని వార్తలు రావడంతో అంతర్జాతీయ మార్కెట్లు లాభాలు ఆర్జిస్తున్నాయి. ఆసియా మార్కెట్లు కూడా లాభాల బాటపట్టాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ భారీ లాభాలను ఆర్జించాయి గత సెషన్ ముగింపు (74,068)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 600 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ఒక దశలో సెన్సెక్స్ 1800 పాయింట్లు లాభపడి 75,849 వద్ద ఇంట్రాడే గరిష్ఠానికి చేరుకుంది.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు.. సెన్సెక్స్ 1205 పాయింట్ల లాభం.. నిఫ్టీ 394 పాయింట్లు జంప్

భారతీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. వరుసగా రెండో రోజు కూడా లాభాలు పొందడం విశేషం. బుధవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1205 పాయింట్ల లాభంతో 75,273.45 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 394.05 పాయింట్ల లాభంతో 23,306.45 వద్ద ముగిసింది. సెన్సెక్స్ మంగళవారం 74,068.45 పాయింట్ల వద్ద ముగియగా, బుధవారం ఉదయం 74,652.01 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది.ఒక దశలో 75,849.76 పాయింట్లను తాకింది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. బుధవారం అంతర్జాతీయ మార్కెట్లు కూడా లాభాల్లో కొనసాగడం భారతీయ స్టాక్ మార్కెట్‌కు కలిసొచ్చింది. అలాగే ఇరాన్-అమెరికా మధ్య చర్చలు, ట్రంప్ శాంతి ప్రతిపాదన వంటి అంశాలు కూడా మార్కెట్‌కు ఊతమిచ్చాయి. ఈ పరిణామంతో అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు కాస్త తగ్గుముఖం పడుతున్నాయి. ఆసియా మార్కెట్లైన దక్షిణ కొరియా బెంచ్‌మార్క్ కోస్పి, జపాన్ నిక్కీ 225 ఇండెక్స్, షాంఘై ఎస్ఎస్ఈ కాంపోజిట్



ఇండెక్స్, హాంకాంగ్ సెంగ్ ఇండెక్స్ వంటివి బుధవారం లాభాల్లో ముగిశాయి. అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ షేర్లు అత్యధికంగా 4.39 శాతం లాభాలు పొందాయి. లార్సెన్ అండ్ టర్బో లిమిటెడ్ 4 శాతం, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ 3.82 శాతం, టైటాన్ కంపెనీ లిమిటెడ్ 3.50 శాతం, ట్రెంట్ లిమిటెడ్ 3.39 శాతం పెరిగాయి.టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, టాటా కన్సల్టెన్సీ, భారత్ ఎలక్ట్రానిక్స్ వంటి కంపెనీలు నష్టాలు చవిచూశాయి. మరోవైపు తాజా పరిణామాలతో అంతర్జాతీయంగా బ్యారెల్ క్రూడాయిల్ చమురు ధర 100 డాలర్ల దిగువకు చేరింది.

# పంత్ ఆట తీరు మారాలి.. లేకుంటే కష్టమే: ఆకాశ్ చోప్రా

టీమిండియా స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కొంత కాలం క్రితం వరకు అంతర్జాతీయ మ్యాచుల్లో పంత్.. తనదైన శైలీలో బ్యాటింగ్ చేస్తూ అందరినీ ఆకట్టుకున్నాడు. అంతేకాక పంత్ బ్యాటింగ్‌కు వస్తున్నాడంటే ప్రత్యర్థి బౌలర్లు భయపడే వారు. తర్వాత అకస్మాత్తుగా ఫామ్ కోల్పోయి జాతీయ జట్టులో స్థానం కోల్పోయాడు. ఇక ఐపీఎల్ 2025లో అయితే పంత్ దారుణంగా విఫలమయ్యాడు.13 మ్యాచ్‌లలో కలిపి కేవలం 269 పరుగులు మాత్రమే చేయగలిగాడు.
పంత్ సారథ్యంలో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ గతేడాది 14 మ్యాచుల్లో 6 మాత్రమే గెలిచి పాయింట్ల పట్టికలో ఏడో స్థానానికి పరిమితమైంది. ఫామ్‌లేమితో సతమతమవుతున్నా రిస్కీ షాట్లతో మూల్యం చెల్లించిన తీరుపై మాజీ క్రికెటర్లు సైతం ఆగ్రహం వ్యక్తం




చేశారు. ఈ నేపథ్యంలో పంత్‌ను ఉద్దేశించి భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తాజాగా కీలక వ్యాఖ్యలు చేశాడు. ఇప్పటికైనా పంత్ ఆట తీరు మారకపోతే.. భారత టీ20 జట్టులో తిరిగి స్థానం దక్కించుకోవడం కష్టమేనని అభిప్రాయపడ్డాడు
జియో హాట్‌స్టార్ నిర్వహించిన ఓ షోలో ఆకాశ్ చోప్రా మాట్లాడుతూ... 'రిషబ్ పంత్ పై విమర్శలు రావడం సరైనదే. సాధారణ ఆటకు విరుద్ధంగా, రిస్కీ షాట్లు ఆడటం అనే చక్రంలో అతడు చిక్కుకున్నాడు. అలానే ఫామ్‌ను తిరిగి పొందే ప్రయత్నమే చేయడం లేదు. గతేడాది మొత్తం రిస్కీ షాట్లు ఆడి విమర్శలు మూటగట్టుకున్నాడు. 2024లో భారత్ చాంపియన్‌గా నిలిచిన తర్వాత టీ20 జట్టుకు అతడు దూరమయ్యాడు' అని ఆకాశ్ చోప్రా తెలిపాడు 'మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేస్తూ వికెట్ కీపర్‌గా సేవలు అందించే పంత్ గురించి ఇప్పుడు టీమిండియా సెలక్టర్లు అసలు పట్టించుకోవడం లేదు. ఓపెనర్ వికెట్ కీపర్‌గా ఓ ఆటగాడు రాణిస్తుంటే (సంజు శాంసన్), ఓపెనర్- వికెట్ కీపర్ లేదంటే వన్‌డౌన్‌లో ఆడే ప్లేయర్‌గా మరొకరు (ఇషాన్ కిషన్) అద్భుతంగా ఆడుతున్నాడు. కాబట్టి ఈసారి ఐపీఎల్‌లో సత్తా చాటితేనైనా తిరిగి జాతీయ జట్టులో పునరాగమనం చేసే ఛాన్స్ అయినా పంత్‌కు దక్కుతుంది. అయితే యువరాజ్ సింగ్ మార్గదర్శనంలో పంత్ ప్రాక్టీస్ చేయడం శుభ పరిణామం. ఈసారైనా పంత్ చక్కగా రాణించాలి. లేదంటే
భవిష్యత్ కష్టమే' అని ఆకాశ్ చోప్రా వెల్లడించాడు.

# బ్యాంకుల ఖాతాదారులకు బిగ్ అలర్ట్.. ఏప్రిల్ నెలలో సెలవులు ఇవే..




నూతన సంవత్సరం(2026) వచ్చి ఇంకో ఐదు రోజులకు మూడు నెలలు పూర్తి కానుంది. మరికొన్ని రోజుల్లో ఏప్రిల్ నెల రానుంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకుల ఖాతాదారులకు బిగ్ అలర్ట్. 2026 ఏప్రిల్ నెలలో పలు పండుగలు, ప్రత్యేకమైన రోజుల కారణంగా వివిధ రాష్ట్రాల్లో బ్యాంకులు మూతపడనున్నాయి. సాధారణ సెలవులతోపాటు కొన్ని రోజులు దేశవ్యాప్తంగా సెలవులు ఉండగా.. మరికొన్ని రోజులు రాష్ట్రాల వారీగా మాత్రమే ఉండనున్నాయి. ఈ మేరకు కస్టమర్లు తమ బ్యాంకింగ్ పనులను ముందుగానే ప్లాన్ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వచ్చే నెలలో ఏఏ రోజుల్లో బ్యాంకులకు సెలవులు ఉండనున్నాయో ఇప్పుడు తెలుసుకుందాం..ఏప్రిల్ 1న బ్యాంకుల వార్షిక ఖాతాల ముగింపు సందర్భంగా సెలవు ఉండనుంది. ఏప్రిల్ 2న మౌనీ గురువారం సందర్భంగా కేరళలో సెలవు ఉండనుంది. ఏప్రిల్ 3న గుడ్ ఫ్రైడే కారణంగా దేశవ్యాప్తంగా బ్యాంకులు మూతపడనున్నాయి. అలాగే ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి, తమిళ నూతన సంవత్సరం, బైశాఖి వంటి పండుగల ప్రకటించారు.

# నేనేదైనా చెబితే బాధ్యతగా ఉంటా.. కానీ వాళ్లు అలా ఉండరు : ట్రోలర్స్‌పై హరీష్ శంకర్

హరీష్ శంకర్ డైరెక్షన్‌లో పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్ రెస్పాన్స్‌తో స్క్రీనింగ్ అవుతోంది. బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో స్పందన రాకపోవడంతో ట్రోలర్స్ అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తూ పలు కామెంట్స్ పెడుతున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా అభిమానులు, మూవీ లవర్స్‌తో చిట్ చాట్ చేస్తున్న డైరెక్టర్ హరీష్ శంకర్ ట్రోలర్స్‌కు తనదైన స్టైల్‌లో కౌంటర్ ఇచ్చాడు.



ఆన్‌లైన్‌లో ట్రోలింగ్‌ను ఎలా హ్యాండిల్ చేస్తారన్న ప్రశ్నకు హరీష్ శంకర్ స్పందిస్తూ.. ట్రోలర్స్‌ను నేనంత సీరియస్‌గా తీసుకోను. ఎందుకంటే వాళ్లు తమ ఐడెంటిటీని కానీ ఇతర విషయాలను గాని బయటకు చెప్పే ధైర్యముండదు. నేనేదైనా చెబితే జవాబుదారిగా, బాధ్యతగా ఉంటా. కానీ వాళ్లు అలా ఉండరు. ఒకవేళ వారిని నేను సీరియస్‌గా తీసుకుంటే ఇప్పటికిప్పుడే నేను సోషల్ మీడియా నుంచి తప్పుకుంటా. ట్రోలర్లు కలెక్షన్లతోపాటు భిన్నమైన విషయాల గురించి మాట్లాడుతుంటారన్నాడు.

నేను డైరెక్టర్ అవ్వాలనుకుంటున్న ప్లాన్ గురించి వారికి చెప్పినప్పుడు నన్ను ట్రోల్ చేసిన మొదటి వ్యక్తులు నా తల్లిదండ్రులు. ఎవరైనా ఎప్పుడైనా హద్దులు దాటితే, అభ్యంతరకర భాష వాడితే వారిని బ్లాక్ చేయడమే కాదు.. లీగల్ యాక్షన్ తీసుకుంటా. అనేక అడ్డంకులు, అనుకోని ముందస్తు విడుదల వంటివి ఎదురైనప్పటికీ సినిమాను సమయానికి థియేటర్లకు తీసుకురావడమే నా పెద్ద విజయం. సినిమా ఫలితాల పట్ల నేను పూర్తిగా సంతృప్తిగా ఉన్నాను.. జనాలు 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రాన్ని ఎంతో ఇష్టపడుతున్నారని చెప్పుకొచ్చాడు హరీష్ శంకర్.

# ఎన్టీఆర్ సతీమణి బర్త్ డే.. జూనియర్ అలాంటి సర్‌ప్రైజ్ ప్లాన్ చేశారా..



టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఇంట్లో రేపు పండుగ వాతావరణం నెలకొనబోతోంది. ఆయన భార్య లక్ష్మీ ప్రణతి పుట్టినరోజు సందర్భంగా ఈసారి ప్రత్యేకంగా గ్రాండ్ సెలబ్రేషన్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. సాధారణంగా ఈ జంట బర్త్‌డే వేడుకలను సింపుల్‌గా జరుపుకుంటూ ఉంటారు. కానీ ఈసారి మాత్రం హైదరాబాద్‌లోని ఓ లగ్జరీ వేదికలో భారీ పార్టీ ఏర్పాటు చేసినట్లు ఫిల్మ్‌నగర్‌లో టాక్ వినిపిస్తోంది. తన భార్యకు సర్ప్రైజ్ ఇవ్వడంలో ఎప్పుడూ ముందుండే తారక్, ఈ వేడుకను మరింత ప్రత్యేకంగా మార్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారని సమాచారం. ఈ లావిష్ పార్టీకి హాజరయ్యే అతిథుల జాబితా కూడా ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న డ్రాగన్ సినిమా టీమ్ మొత్తం ఈ వేడుకలో పాల్గొనే అవకాశముంది. దర్శకుడు ప్రశాంత్ నీల్‌తో పాటు చిత్ర యూనిట్ సభ్యులు, అలాగే ఇండస్ట్రీలో తారక్‌కు అత్యంత సన్నిహితులైన కొందరు ప్రముఖులు, మెగా ఫ్యామిలీ సభ్యులు కూడా ఈ పార్టీలో సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. షూటింగ్ బిజీ సమయంలో జరుగుతున్న ఈ సెలబ్రేషన్ యూనిట్‌కు కూడా మంచి రిలీఫ్‌గా మారనుందని అభిమానులు భావిస్తున్నారు. ఇక ఒకవైపు ఈ వేడుకలు జరుగుతుండగా, మరోవైపు డ్రాగన్ సినిమాపై అంచనాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఖ+ఫీ, సలార్ వంటి భారీ హిట్స్ తర్వాత ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై భారీ హైప్ నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సమాచారం.

# ఇన్‌స్టాగ్రామ్‌లోకి 'అన్నా కొణిదెల' గ్రాండ్ ఎంట్రీ.. అభిమానుల నుంచి భారీ స్పందన



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా ఇప్పుడు సోషల్ మీడియాలోకి అడుగుపెట్టి 'అన్నా కొణిదెల'గా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఖాతా ప్రారంభించగానే అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆమె తొలి పోస్టు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. మొదటి పోస్ట్ సాధారణ పరిచయంకి సంబంధించింది కాగా , రెండో పోస్టులో భర్త పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. తన బయోలో ' రష్యన్ హార్ట్ , ఇండియన్ సోల్ అని పేర్కొనడం ద్వారా తన వ్యక్తిత్వాన్ని అందంగా వ్యక్తపరిచారు అన్నా లెజినోవా.రష్యాలో జన్మించిన ఆమె, భారతీయ కుటుంబంలోకి కోడలిగా చేరిన తర్వాత రెండు సంస్కృతుల సమ్మేళనంగా జీవిస్తున్నానని తెలియజేసింది. అలాగే ప్రేమ, కృతజ్ఞతలతో జీవిస్తూ నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని కూడా తన ప్రొఫైల్‌లో తెలియజేశారు. ఇన్‌స్టాగ్రామ్ ఎంట్రీ సందర్భంగా షేర్ చేసిన పోస్టులో, చాలా కాలంగా సోషల్ మీడియాలోకి రావాలని అనుకున్నానని, ఇప్పుడు సరైన సమయం అనిపించిందని తెలిపారు. చిరంజీవి ఆశీస్సులు, పవన్ కళ్యాణ్ మద్దతుతో ఈ కొత్త ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నానని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఆమె ఖాతా ప్రారంభించిన కొద్ది గంటల్లోనే ఫాలోవర్స్ సంఖ్య లక్ష దాటడం విశేషం.అన్నా కొణిదెల ఇన్‌స్టాలోకి ఎంట్రీ ఇవ్వడంతో పవన్ కళ్యాణ్ తన భార్యకు స్వాగతం పలుకుతూ ఒక పోస్ట్ చేశాడు. 'డియర్ అన్నా కొణిదెల, ఇన్‌స్టాగ్రామ్‌లోకి నీకు సాదర స్వాగతం.. ఈ వేదిక ద్వారా నువ్వు అర్థవంతమైన మరియు స్ఫూర్తిదాయకమైన విషయాలను పంచుకుంటావని ఆశిస్తున్నాను' అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక పవన్ కళ్యాణ్ సోషల్ మీడియాలో ఉన్నప్పటికీ అభిమానులతో ఎక్కువగా మమేకం కావడం అరుదు.

# బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న 'ధురంధర్ 2' ..పుష్ప2 రికార్డ్ కూడా బ్రేక్ చేసిందిగా..

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌వీర్ సింగ్ నటించిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్: ది రివెంజ్ బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ భారీ సీక్వెల్ విడుదలైన కొద్ది రోజుల్లోనే కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. కేవలం 6 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.919 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి, త్వరలోనే రూ.1000 కోట్ల క్లబ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ చిత్రం రణ్‌వీర్ సింగ్ కెరీర్‌లోనే అతిపెద్ద హిట్‌గా నిలుస్తోంది. ఇప్పటివరకు ఆయన చేసిన సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ఇది కొత్త రికార్డు సృష్టించడమే కాకుండా, హిందీ చిత్ర పరిశ్రమలో కొత్త



బెంచ్‌మార్క్‌లను సెట్ చేస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికా మార్కెట్‌లో ఈ సినిమా అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. కేవలం 6 రోజుల్లోనే 16.5 మిలియన్ డాలర్ల వసూళ్లు రాబట్టి, త్వరలోనే బాహుబలి 2 పేరిట ఉన్న రికార్డును బ్రేక్ చేసే దిశగా దూసుకుపోతోంది. విదేశాల్లో కూడా ఈ స్థాయి ఆదరణ రావడం చిత్రానికి భారీ ప్లస్‌గా మారింది. ఇండియాలో కూడా ఈ చిత్రం తన జోరు కొనసాగిస్తోంది. వీక్‌డేస్‌లోనూ స్ట్రాంగ్ హోల్డ్ ప్రదర్శిస్తూ మంగళవారం నాటికి రూ.575 కోట్ల నెట్ కలెక్షన్లు నమోదు చేసింది. కేవలం 5 రోజుల్లోనే రూ.500 కోట్ల నెట్ మార్క్‌ను అందుకుని, అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న హిందీ చిత్రంగా పుష్ప 2 రికార్డును అధిగమించింది.

ఈ చిత్రంలో సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, ఆర్. మాధవన్ వంటి స్టార్ నటులు కీలక పాత్రలు పోషించారు. దర్శకుడు ఆదిత్య ధర్ అద్భుతమైన మేకింగ్, హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు, దగ్గర చేశాడు.

# చిరంజీవి - బాలకృష్ణ కలిసి నటించిన ఒకే ఒక్క సినిమా



తెలుగు సినీ ఇండస్ట్రీలో నాలుగు దశాబ్దాల నుంచి అగ్ర కథానాయకులుగా కొనసాగుతున్న మెగాస్టార్ చిరంజీవి, నందమూరి నటసింహం బాలకృష్ణను ఒకే ఫ్రేమ్‌లో చూడాలని కోట్లాది మంది అభిమానులు కలలు కంటున్నారు. ఇటీవల బాలయ్య 'స్వర్ణోత్సవ' వేడుకల సందర్భంగా, తమ ఇద్దరి కాంబినేషన్‌లో ఒక సినిమా రావాలని చిరంజీవి స్వయంగా ఆకాంక్షించడంతో ఈ చర్చ మళ్లీ ప్రారంభమైంది. అభిమానులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈ అరుదైన దృశ్యం నాలుగు దశాబ్దాల క్రితమే సాధ్యమైందన్న విషయం చాలా మందికి తెలియదు.అభిమానులకు కనువిందు చేశారుసరిగ్గా మూడు దశాబ్దాల క్రితం, తెలుగు సినీ పరిశ్రమలోని హేమాహేమీలందరినీ ఒకే సినిమాలో చూశారు. వెంకటేష్, అర్జున్, రాజేంద్రప్రసాద్ హీరోలుగా 1987లో విడుదలైన 'త్రిమూర్తులు' చిత్రం తెలుగు సినీ చరిత్రలో ఒక మైలురాయి అని చెప్పొచ్చు. కె. మురళీమోహనరావు దర్శకత్వంలో, బాలీవుడ్ సూపర్ హిట్ 'నసీబ్'కు రీమేక్‌గా వచ్చిన ఈ చిత్రంలో ఒక ప్రత్యేకమైన పాట ఉంది. ఆ పాటలోనే చిరంజీవి, బాలకృష్ణ ఒకరి పక్కన ఒకరు కనిపిస్తూ అభిమానులకు కనువిందు చేశారు. వీరిద్దరితోపాటు నాగార్జున, కృష్ణ, శోభన్ బాబు, కృష్ణంరాజు వంటి స్టార్ హీరోలందరూ తళుక్కున మెరిశారు.

హీరోలు, హీరోయిన్లు అందరూ నటించారుహీరోలతో పాటు అప్పటి టాప్ హీరోయిన్లు విజయశాంతి, రాధ, భానుప్రియ, రాధిక, శారద వంటి వారు కూడా ఇందులో పాలుపంచుకున్నారు. ఇంతమంది దిగ్గజ నటీనటులు ఒకే పాటలో కనిపించడం తెలుగు సినిమా చరిత్రలో మరే సినిమాలోనూ ఇంతవరకు, గతంలో కూడా జరగలేదు. అయితే 'త్రిమూర్తులు' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేదు. హిందీలో సూపర్ హిట్ అయినా, తెలుగు ప్రేక్షకులను మాత్రం నిరాశపరిచింది. చిరంజీవి, బాలయ్య ప్రస్తుతం బాబీ, గోపీచంద్ మలినేని దర్శకత్వంలో నటిస్తున్నారు. ఈ రెండు సినిమాలు కూడా గ్యాంగ్ స్టర్ డ్రామాగా రూపుదిద్దుకోవడం విశేషం. ఈ ఏడాది విజయదశమికి బాలయ్య సినిమా విడుదలయ్యే అవకాశం ఉంది.

# అన్న లవ్‌లో ఉన్నట్లు ఎవరికీ తెలియదు.. వరుణ్ తేజ్ సీక్రెట్‌ను బయటపెట్టిన నిహారిక



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిల ప్రేమ వ్యవహారంపై ఆయన సోదరి, నటి నిహారిక కొణిదెల ఆసక్తికరమైన విషయాలను పంచుకుంది. తన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం 'రాకాస' ప్రమోషన్స్ లో భాగంగా మాట్లాడిన ఆమె, తన అన్నయ్య తన ప్రేమను ఎంత రహస్యంగా కాపాడుకున్నారో వివరిస్తూ ఆశ్చర్యం వ్యక్తం చేసింది.'మా అన్నయ్య ప్రేమ విషయం నాకు మొదటి నుంచీ అస్సలు తెలియదు. వారిద్దరూ దాదాపు నాలుగేళ్ల పాటు ప్రేమలో ఉన్నా, ఆ విషయాన్ని కనీసం నా దగ్గర కూడా పొక్కనివ్వలేదు. వరుణ్ అన్నయ్య పుట్టినరోజు వేడుకలకు లావణ్య రావడం చూసినప్పుడు నాకు కలిగింది.

# సవాల్ చేసి మరీ అవార్డు కొట్టాడయ్యా..

రంగుల ప్రపంచం టాలీవుడ్‌లో ప్రతిరోజూ వందల మంది అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి వస్తుంటారు. కానీ, కొందరు మాత్రమే తమ ముద్ర వేయగలుగుతారు. అందులోనూ ఒక నటుడు అరంగేట్రంలోనే "నేను ప్రేక్షకులను నవ్వించలేకపోతే నటన మానేస్తాను" అని బహిరంగంగా సవాల్ విసిరారంటే, అది అతివిశ్వాసమో లేక తన ప్రతిభపై ఉన్న అచంచలమైన నమ్మకమో అర్థం కాక ఇండస్ట్రీ వర్గాలు ఆశ్చర్యపోయాయి. ఆ నటుడే.. కృష్ణ బురుగుల. నేడు అదే మాటను నిజం చేసి, విమర్శించిన నోళ్లతోనే చప్పట్లు కొట్టించుకుంటున్నారు.

ఆ ఒక్క మాట.. ఎన్నో విమర్శలు 'జిగ్రీస్' సినిమా ప్రమోషన్ల సమయంలో కృష్ణ బురుగుల చేసిన ఆ సాహసోపేత ప్రకటన సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపింది. "కొత్తగా వచ్చిన ఈ నటుడికి ఇంత గర్వమా?" అని కొందరు, "ఇది పబ్లిసిటీ స్టంట్" అని మరికొందరు పెదవి విరిచారు. నెగటివ్ ట్రోల్స్ కూడా వచ్చాయి. కానీ, కృష్ణ మాత్రం వేటికీ చలించలేదు. తన శ్రమను, నటనను మాత్రమే నమ్ముకున్నారు. ఆయన దృష్టి అంతా తాను పోషిస్తున్న పాత్రపై, పండించాల్సిన హాస్యంపైనే ఉంది.

సినిమా విడుదలయ్యాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తెరపై కృష్ణ బురుగుల కనిపించిన ప్రతిసారీ థియేటర్లలో నవ్వుల పువ్వులు పూశాయి. సహజమైన బాడీ




లాంగ్వేజ్, టైమింగ్‌తో ఆయన పండించిన హాస్యం ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించింది. కేవలం డైలాగ్స్ మాత్రమే కాకుండా, హావభావాలతోనూ మెప్పించవచ్చని ఆయన నిరూపించారు. సినిమా చూసిన వారంతా "అతను అన్న మాట నిలబెట్టుకున్నాడు" అని ప్రశంసల వర్షం కురిపించారు.గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025: దక్కిన గుర్తింపుకృష్ణ బురుగుల కృషికీ, ప్రతిభకూ తగిన ప్రతిఫలం 'తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2025' రూపంలో దక్కింది. 'జిగ్రీస్' చిత్రంలో ఆయన కనబరిచిన అద్భుత నటనకు గాను 'ఉత్తమ హాస్య నటుడు' అవార్డు ఆయనను వరించింది. స్టేజ్‌పై ఆ ప్రతిష్టాత్మక అవార్డును అందుకుంటున్నప్పుడు ఆయన కళ్లలో కనిపించిన మెరుపు.. ఆయన పడ్డ కష్టానికి, ఎదిరించిన విమర్శలకు లభించిన సమాధానం. ఒకప్పుడు విమర్శించిన వారే, ఆయన అవార్డు అందుకుంటుంటే చప్పట్లు కొట్టడం ఒక నటుడిగా కృష్ణ సాధించిన అసలైన విజయం.

క్వాలిటీకే ప్రాధాన్యత.. ఆచి తూచి అడుగులుఅవార్డు వచ్చాక కృష్ణ బురుగులకు వరుస అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా ఇలాంటి సమయంలో చాలామంది నటులు దొరికిన ప్రతి సినిమాను ఒప్పేసుకుంటారు. కానీ, కృష్ణ ఇక్కడ తన పరిణితిని చాటుకుంటున్నారు.

# ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టిన శ్రీముఖి.. హైదరాబాద్‌లో కొత్త రెస్టారెంట్ ప్రారంభం



టాలీవుడ్ ప్రముఖ యాంకర్, నటి శ్రీముఖి ఫుడ్ బిజినెస్‌లోకి అడుగుపెట్టింది. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో ఉన్న క్యాపిటల్ పార్క్‌లో తన స్నేహితులు శ్రావణ్, ఆనంద్, రవిలతో కలిసి 'ఫుర్సత్' అనే రెస్టారెంట్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా శ్రీముఖి మాట్లాడుతూ.. తనకు భోజనం అంటే చాలా ఇష్టమని, ముఖ్యంగా బిర్యానీ, చికెన్ కర్రీలతో పాటు వెజిటేరియన్ వంటకాలను కూడా ఆస్వాదిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వచ్చి ప్రశాంతంగా గడిపేలా, ఒక మంచి అనుభూతిని అందించేలా ఫుర్సత్‌ను తీర్చిదిద్దినట్లు ఆమె వివరించారు. ఈ రెస్టారెంట్‌లో సుమారు 300 మంది కూర్చునే సదుపాయంతో పాటు ప్రత్యేకమైన బ్యాంక్వెట్ హాల్స్ కూడా ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. నల్లి గోష్ట్ బిర్యానీ వంటి ప్రత్యేక వంటకాలు ఇక్కడ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని, సరసమైన ధరలకే నాణ్యమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని శ్రీముఖి పేర్కొన్నారు.

భాగస్వాములు శ్రావణ్, ఆనంద్, రవి మాట్లాడుతూ.. రుచి, సేవలలో ఎక్కడా రాజీ పడకుండా సంప్రదాయ, ఆధునిక వంటకాల కలయికతో మెనూని రూపొందించామని చెప్పారు.

# టాలీవుడ్ న్యూ క్రష్ ద్రిషికా చందర్.. క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్న 'సుయోధన' బ్యూటీ



'సుయోధన' చిత్రంతో మరోసారి తెలుగు ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది ద్రిషికా చందర్. గిన్నిస్ రికార్డు సృష్టించిన 'మనసానమః' లఘు చిత్రంతో అంతర్జాతీయ స్థాయిలో 40కి పైగా ఉత్తమ నటి అవార్డులు అందుకున్న ఈమె.. ఇప్పటికే పలు చిత్రాలతో గుర్తింపు తెచ్చుకుంది. తన అద్భుత నటనతో ప్రశంసలు అందుకుంది. రాబోయే రోజుల్లో విభిన్నమైన పాత్రలతో అలరించడానికి రెడీ అవుతోంది.శ్రీరామనవమి పండగ సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సినిమాలలో 'సుయోధన' ఒకటి. ప్రియదర్శి హీరోగా నటించిన ఈ ఈ సైకలాజికల్ థ్రిల్లర్ మూవీలో ద్రిషికా చందర్ హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే రిలీజైన ప్రచార చిత్రాల్లో ద్రిషికా ప్రేక్షకులను ఆకర్షించింది. న్యూయార్క్‌లోని ప్రతిష్ఠాత్మక పార్సన్స్ స్కూల్ ఆఫ్ డిజైన్ లో చదువుకున్న ఆమె, థియేటర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించింది.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567